


18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 30 మార్చి 2025 | పేజీలు 15




## వచ్చే ఏడాది నుంచే అన్నదాత సుఖీభవ

### పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయాన్ని వచ్చే ఏడాది నుండి ప్రారంభించటానికి చర్యలు తీసుకొంటున్నట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం రైతులకు సబ్సిడీపై మంజూరైన

మిగతా 2లో









## ఉగాది ఉత్సవాలను
# సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

- అన్ని ఏర్పాట్లను వెంటనే చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురము మేజర్ న్యూస్: ఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, విజయవంతంగా నిర్వహించాలని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉగాది ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే ఉగాది ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం జాయింట్ కలెక్టర్ ఇంచార్జిగా ఉంటారన్నారు. మినిట్ టు మినిట్, ఇన్విటేషన్ సిద్ధం చేయాలన్నారు. ఉగాది ఉత్సవాలలో వేద పండితుల ఆశీర్వాదం, పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం, ఉగాది పచ్చడి పంపిణీ, ఎద్దులబండి

మిగతా 2లో






## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### - ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి తన కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. అనంతరం తన కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుండి ఎన్టీఆర్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.

## నసనకోట ముత్యాలమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం.. ఆలయ ఈవో వెంకటేష్

**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో ప్రఖ్యాతిగాంచిన ముత్యాలమ్మ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవస్థానం వద్ద 03/04/2025 నుండి 02/04/2026 తేదీ వరకు అనగా ఒక సంవత్సరం పాటు క్రింద తెలిపిన తదితర హక్కులు పొందుటకు గాను సదరు హక్కులను 02/04/2025 తేదీ యందు ఉదయం 11 గంటలకు సదరు దేవస్థానం వద్ద దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలంలో ఈ క్రింది షరతులకు లోబడి వేలం జరుగును. కావున ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనవచ్చని ముత్యాలమ్మ దేవాదాయశాఖ అధికారి వెంకటేష్ తెలియజేశారు. మరిన్ని వివరాలకు దేవాదాయశాఖకార్యాలయంనుసంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## కోళ్ల ఫారం నిర్వాహకులకు నోటీసు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామ సమీపంలో కోళ్ల ఫారం నిర్వాహకులకు పంచాయతీ కార్యదర్శి భ్రమరాంబిక శనివారం నోటీసును అందజేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి నోటీసు గురించి మాట్లాడుతూ బెలుగుప్ప సమీపంలో ఆర్డిటి కాలనీ దగ్గరలో కోళ్ల ఫారం పెట్టడం జరిగిందని, అదే ఏరియాలో శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ స్కూల్ ఉందని అందులో దాదాపు 1100 మంది విద్యార్థులు చదువుకుంటు న్నారని కోళ్ల ఫారం నుండి వచ్చే దుర్వాసన ఈగలు, దోమలు ఎక్కువగా ప్రబలుతున్నందున వివిధ రకాల ఆరోగ్య సమస్యలు అక్కడ నివసిస్తున్న ఎస్సీ కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై పలుమార్లు కోళ్ల నిర్వహణకునికి తెలపడం జరిగిందని, కోళ్ల ఫారం నుండి వస్తున్న ఈగలు తినే ఆహారం పై వాలడంతో అక్కడ ప్రజలు అస్వస్థకు గురికావడం జరిగిందని కావున కోళ్ల ఫారం నిర్వాహకులకు శనివారం నోటీస్ ఇవ్వడం జరిగిందని, నోటీసు అందిన రోజు నుండి ఏడు రోజుల లోపల కోళ్ల ఫారం ఖాళీ చేయవలెనని లేనిచో కోళ్ల ఫారం నిర్వాహకులపై పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## సజావుగా పదవ తరగతి ఒకేషనల్ పరీక్ష



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శనివారం జరిగిన ఒకేషనల్ పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఒక పరీక్ష కేంద్రంలో (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) ఒకేషనల్ పరీక్ష నిర్వహించామని, జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రంలో107 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 104 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

## ప్రతి 3 పంటలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించాలని

### భూసార కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనాథ రెడ్డి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలము నందు కమ్మూరు రైతు సేవా కేంద్రము లో గ్రామ రైతులకు భూసార కేంద్రం, వ్యవసాయ అధికారి శ్రీనాథ రెడ్డి ఆధ్వర్యం లో మట్టి పరీక్షల ఆధారంగా ఏవిధంగా సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలి అను అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ఈ శిక్షణా కార్యక్రమాలు కేంద్ర మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖల అమలవుతున్న భూ సార పరిరక్షణ పథకం లో భాగంగా జరుగుతున్నాయని రైతులు తమ వ్యవసాయ భూముల్లో ఆరుతడి పంటలకు 3 సంవత్సరాలకు ఒకసారి, నీటి వసతితో పండే పంట భూములకు ప్రతి 3 పంటలకు ఒకసారి ఖచ్చితంగా మట్టి పరీక్షలు చేయించాలని తెలిపారు. అలాగే ఈ మట్టి పరీక్షల కోసం మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి ,ఎక్కడ సేకరించకూడదు, మట్టి నమూనాలు సేకరించడం లో ఏ జాగ్రత్తలు పాటించాలి మొదలగు విషయాలను తెలియచేసారు. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం సుమారు 37000 కోట్ల రూపాయలను రసాయనిక ఎరువులను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు కేటాయించిందని తెలిపారు. రైతులు అన్ని పంటలకు వాడే యూరియా అసలు ధర సుమారు 1416.50/- రూపాయలు కానీ కేంద్ర ప్రభుత్వం 1150/-రూపాయలు ప్రతి బ్యాగు మీద సబ్సిడీ ఇస్తూ చిన్న సన్నకారు రైతులను దృష్టిలో వుంచుకొని కేవలం 266.50 రూపాయల యూరియా సంచిని అందచేస్తున్నది. కానీ చవకగావుందని రైతులు యూరియాను కావలసిన మోతాదు కన్నా అధికంగా వాడటం వల్ల అలాగే కాంప్లెక్స్ ఎరువులు వాడవలసిన మోతాదు మించి వాడటం వల్ల చీడ పీడల సమస్యలు, భూములు నిస్సారం కావడమే కాక దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు నష్ట పోవడ మే కాక తీవ్ర వాతావరణ మార్పులకు కూడా దారితీసి వ్యవసాయ రంగం దెబ్బ తింటుందని, కాబట్టి రైతులు శాస్త్రీయంగా ఆలోచించి మట్టి పరీక్షల ఆధారంగానే సమగ్ర ఎరువుల యాజమాన్యం విధానాలు అవలంభించి తద్వారా సుస్థిర దిగుబడులు సాధించాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఎంపీఈఓ రమాదేవి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పందుల దొంగల అరెస్ట్

### - రూ.30,000ల నగదు స్వాధీనం - పరారీలో మరో ఇద్దరు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామానికి చెందిన బోయ రాజు అనే వ్యక్తికి చెందిన పందులను దొంగిలించారని జనవరి ఆరవ తేదీ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశామని బెలుగుప్ప ఎస్ఐ శివ తెలిపారు. ఇందులో భాగంగా నిన్నటి దినం అనగా శుక్రవారం రోజు గుండ్లపల్లి క్రాసింగ్ నందు ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగు తుండడంతో వారిని అరెస్టు చేసి విచారించగా ఈ వ్యక్తులే పందుల దొంగతనం చేసినట్లు తెలిసిందన్నారు. రాయదుర్గానికి చెందిన నాగరాజు (అలియాస్) గబ్బర్ సింగ్, కళ్యాణదుర్గానికి చెందిన ఎరుకల బాలరాజు (అలియాస్) ముత్యాలప్ప అనే వ్యక్తులు పందులను దొంగతనం చేసి అనంతపురం పట్టణానికి చెందిన ఆదినారాయణ అనే వ్యక్తికి విక్రయించినట్లు వారు తెలిపారు. ఇందులో మరో ముగ్గురు నిందితులు ఉన్నట్లు ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన ఇద్దరు వ్యక్తులు నుంచి 30వేల రూపాయలు వారి నుండి స్వాధీనం చేసుకున్నామన్నారు. మిగిలిన ముగ్గురు ముద్దాయిలలో మరో నిందితుడిని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గం జిల్లా జైలులో ఉన్నాడన్నారు. వీరు దొంగతనం చేసేటప్పుడు ఎవరైనా చూస్తే, దగ్గరకు వస్తే బొలెరో వాహనంలో రాళ్లు, సోడా సీసాలుతో వారి పై దాడి చేసేవారన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలిస్తున్నామని ఎస్ఐ శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ మల్లికార్జున, నరసింహులు, పోలీసులు నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది నుంచే అన్నదాత సుఖీభవ

▸▸ మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ పనిముట్లు అందచేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... ప్రతి రైతుకు ఏడాదికి మూడు విడతల్లో రూ. 20వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని వచ్చే ఏడాది నుండి ప్రారంభించట్టానికి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చటానికి చంద్రబాబు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. సాగు ఖర్చులు తగ్గించి పంట అధికోత్పత్తి ద్వారానే అది సాధ్యమవుతోందని చెప్పారు. ఆధునిక వ్యవసాయ విధానం, యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయం పద్ధతులు అనుసరించడం ద్వారానే లాభాల బాట పట్టించవచ్చున్నారు. అందుకోసమే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అగ్రతాంబులం వేస్తోందన్నారు. రైతు ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్ లో ధర పతనమైనప్పుడు ప్రభుత్వమే కనీస మద్దతు ధరపై కొనుగోలు కేంద్రాల ద్వారా ఉత్పత్తులు కొనటం జరుగుతోందన్నారు. దాంతో బహిరంగ మార్కెట్ లో ధరలు పెరిగి కొనుగోలుదారులు ముందుకు వస్తారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా చంద్రబాబు నాయకత్వం లోని ప్రభుత్వం చేదోడు వాదోడుగా నిలిస్తోందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా తొలి విడతగా 126 మంది రైతులకు రూ. 18.56 లక్షల విలువైన వ్యవసాయ పనిముట్లు అందచేయడం జరుగుతోందన్నారు. రాబోయే ఏడాది మరికొంత మందికి విస్తరిస్తామన్నారు. గత టిడిపి ప్రభుత్వం లో వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడ్డ రైతులకు అమలు చేసిన పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. తిరిగి వాటిని పునః ప్రారంభించి రైతులకు అండగా నిలవటానికి చంద్రబాబు కృషి చేస్తూన్నారన్నారు. అలాగే రైతు రథం కింద సబ్సిడీ ట్రాక్టర్స్ అందచేయాలని అసెంబ్లీ సమావేశాల్లో తాను ప్రస్తావించానన్నారు. వచ్చే ఏడాది నుండి రైతు రథాలు కూడా అమలు చేస్తారన్నారు. రైతుల బాగుకోసం పరితపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని కోరారు. ఆయన నాయకత్వన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మానాయక్, ఏఓ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను అధికారులు వ్యక్తిగతంగా ఆహ్వానించాలన్నారు. ప్రోటోకాల్, బందోబస్తు, సెక్యూరిటీ ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వేసవి సందర్భంగా మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. రెవెన్యూ భవనం డెకరేషన్ బాగా ఉండాలని, ఎంట్రెన్స్ గేట్ కూడా అలంకరించాలని, రంగోలి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వారి సిబ్బంది పాల్గొనాలని, వారికి స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగాది ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, డిఈఓ ప్రసాద్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేష నాయుడు, జిల్లా పర్యటక శాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ హరికుమార్, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ వేడుకలు

### తెలుగు ప్రజల సంక్షేమం కోసం పుట్టిందే తెలుగుదేశం పార్టీ

### తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం, ఒక ప్రభంజనం - టిడిపి మండల నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం పుట్టిందని, తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం, ఒక ప్రభంజనమని మండల టిడిపి నాయకులు అన్నారు. బెలుగుప్ప స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు మండలటిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా 43 వ పార్టీ ఆవిర్బావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజకీయాలలోనే సంక్షేమ పర్వానికి తెర తీసిన సందర్భం. దేశంలోనే ప్రాంతీయ పార్టీలకు ఒక మోడల్ ఒక ఆదర్శము అన్నారు. 43 సంవత్సరాల కిందట ఇదే రోజు తెలుగుదేశం పార్టీ ఆర్భవించింది. ఆవిర్భవించిన తొమ్మిది నెలలకే కాంగ్రెస్ అధిపత్యాన్ని గండి కొట్టి రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుంది. అంతేకాకుండా వెనుకబడిన తరగతులు వారికి రాజకీయ సోపానంగా మారింది, ప్రజల దగ్గరకు రాజకీయాలను నడిపించిందని వారినే రాజకీయాలు నిర్ణేతలుగా మార్చిందని, రాజకీయం అంటే ఆధిపత్యం కాదు, ప్రజాసేవా అని చాటింది తెలుగుదేశం వ్యవస్థాపకుడు అధ్యక్షుడు నందమూరి తారకరామారావు ఆదర్శం, సందేశం ఆచరణ సమాజమే దేవాలయం. రాజకీయాల్లో అత్యంత క్రియాశీలకంగా ఉన్న పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, అవులన్న నారాయణస్వామి, దుద్దేకుంట మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, విరుపాపల్లి రాధాకృష్ణ, నక్కలపల్లి వెంకటరామిరెడ్డి, సురేష్, స్టోర్ డీలర్ తిమ్మప్ప, దామోదర్, డబ్బర లక్ష్మీనారాయణ, బాలాజీ, రుద్రయ్య, శివ, యం ధనంజయ్య, అంగడి శ్రీరాములు, బైనే నారాయ స్వామి, తిప్పేస్వామి, సూరి, శ్రీరంగపురం తిప్పేస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వాడి గుండె చప్పుడు దివంగత ఎన్టీఆర్

### ఘనంగా తెదేపా 43వ వ్యవస్థాపక దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెలుగువాడి గుండెచప్పుడు దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు అని, తెలుగు వాడి ఆత్మ గౌరవ నినా దంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీలో ఎన్టీఆర్ ఒక సరికొత్త ఒరవడిని, కొత్త తరహా రాజకీయాన్ని తీసుకొచ్చారని తెదేపా మండల కన్వీనర్ విజయ భాస్కర్, పట్టణ కన్వీనర్ ఎం. రామాంజనేయులు, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు, మాజీ ఎంపీపీలు కె. జె కుళ్లాయప్ప, సుంకర రత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్ తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు మండల తెదేపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో తెదేపా 43వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం పై తెదేపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగత ఎన్టీఆర్ చిత్రపటం తో పార్టీ కార్యాలయం నుంచి కవితా హొటల్ సర్కిల్ వద్దకు భారీ ప్రదర్శనగా వెళ్లారు. అక్కడ భారీ ఎత్తున ఏర్పాటు చేసిన దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అక్కడ కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెదేపా అని కీర్తించారు. నిరుపేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించిన ఘనత దివంగత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలు చేసి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కితాబిచ్చారు. జనతా వస్త్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీర, పురుషుల కు దొవెత పంచిపెట్టారని గుర్తు చేశారు. దివంగత ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. బీసీలకు పార్టీలో అన్ని రకాల పదవుల్లో ఆ అవకాశం కల్పించి, వారికి అగ్ర తాంబూలం ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సీతారాములు, లాయర్ శ్రీనివాసులు, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, తాజుద్దీన్, మాజీ ఎంపిటీసీ సుంకన్న, ప్యాపిలి నాగన్న, పాతపేట గోవిందు, ఈడిగ జగదీష్, దండ కృష్ణ ప్రసాద్, బేల్దారి భాష, పెద్ద ముష్టోర్ చంద్రబోస్, రామకృష్ణ, ఇంద్రావతి సుధాకర్,బి. గోపాల్, బాణాల రాజశేఖర్, పల్లా హరినాథ్, ప్రభాకర్, వార్డు సభ్యులు వేల్పుల వాసు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని పట్టణంతో పాటు గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ 43ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాలు మేరకు అయన తనయుడు యువ నాయకులు గుత్తి, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మండల కన్వీనర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్, టిడిపి సీనియర్ నాయకులు దిల్కాశీనా, గోవిందు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ మండలంలోని బేతాపల్లి, జక్కల చెరువు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ జెండా ఆవిష్కరించి తెలుగుదేశం పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలు మను గుర్తు చేశారు. ఎన్టీఆర్ జోహార్లు అంటు నినాదాలు చేశారు. ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా దర్మపురం మాముదూరు, కొత్తపేట, కరిడికొండ తో అయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్ లు, యంపిటిసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, టీడీపీ జెండాలు ఎగరవేసి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దర్మపురం శ్రీనివాస్ చౌదరి, పల్లా సాంఖ, బ శివ యాదవ్, గోవర్ధన్ గౌడ్, చిన్న రెడ్డి యాదవ్, లాయర్ సోమశేఖర్, వీరాంజీనేయులు, బేతాపల్లి యంపిటిసి ధనంజయ, జక్కల చేరువు యంపిటిసి జింకల నారాయణ స్వామి, అగ్గి రాముడు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలు చక్కటి చేతిరాత అలవర్చుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే బడి పిల్లలు చక్కటి చేతిరాత వ్రాయడం అలవాటుగా చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. మండలంలోని కమలపాడు గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు సమయానికి పాఠశాలకు హాజరై, ప్రతిరోజు జరిగే ప్రార్థనలో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులతో పాటు ప్రార్థనలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి వారితో పాటు జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రతిరోజు పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధించే అంశాలను శ్రద్ధగా విని వాటి పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. 2025 ఏప్రిల్ 9వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 2 వ సంగ్రహణాత్మక మదింపు పరీక్షల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాయంపల్లిలో పారిశుద్ధ్యం చర్యలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామ ప్రజలు తమ ఇంటి పరిసరాలతో పాటు చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి వసికేరి మహేష్ అవగాహన కల్పించారు. మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ శనివారం పారిశుధ్యం పనులు చేపట్టారు. గ్రామంలోని అన్ని కాలనీల్లో రహదారుల వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు తొలగించారు. రహదారుల వెంబడి మురుగు కాలువల్లో మురుగునీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం తొలగించి, మురుగునీరు కాలువల వెంబడి సాఫీగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. దోమల వ్యాప్తి నివారణకు నీటి నిల్వల వద్ద పొడి సున్నం చల్లిం చారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా వాహనాల ద్వారా సంపద సృష్టి కేంద్రానికి తరలించారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత చర్యలు అనుసరించాలని, లేదంటే దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా సోమలాపురంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని సోమలాపురం గ్రామంలో శనివారం టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగు తమ్ముళ్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి భీమ్లింగ, నాయకులు అంగడి రాజశేఖర్, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది ఉత్సవం



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఉగాది ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవహ జగదీష్ ఉగాది విశిష్ట తను వివరించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా హిందువులకు ఉగాదితోనే తొలి పండుగతో నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. శ్రీరాముని పట్టాభి షేకం, యుధుష్టరని పట్టాభిషేకం, శాలివాహనుడు శకులను సరిహద్దులు దాటించి న రోజు కూడా ఉగాది కాబట్టి హిందువులకు ఎంతో ప్రత్యేకమైన రోజు అని తెలిపారు. ప్రకృతిలో మార్పు ఉగాది రోజు నుంచే ప్రారంభమవుతుందన్నారు. ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలను సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



**పామిడి, మేజర్ న్యూస్:** పామిడి పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శనివారం అధికారులు, నాయకులు దుస్తులు, చెప్పులు, ఇతరత్రా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారిశు ధ్య కార్మికుల కృషి ఫలితంతోనే పట్టణం పరిశుభ్రంగా ఉందన్నారు. పారిశుధ్య కార్మి కులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో భాగంగా దుస్తులు, చెప్పులు, ఆయిల్, సబ్బులు అందజేయడం జరిగిందన్నారు. పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్స్న, ఈఓ గోపాల్, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివా సరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌసీ పీరా, ఏపీ గిరిజన సహకారం సంస్థ డైరెక్టర్ రమేష్నాయక్, మాజీ కౌన్సిలర్లు చెన్నవరం మహబూబ్ బాషా, టీటీ రమణరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు నల్లబోతుల శ్రీనివాసులు, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన కృష్ణ, ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్, నాయకులు సుదర్శన్బాబు, వెంకటేష్, ఆనంద్, సుం కప్ప, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన నాయకుడు ఎన్టీఆర్

### పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఘన నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** పేద ప్రజల కోసం నిత్యం పోరాటం చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసినా మహా నాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పలువురు తెలుగు తమ్మళు కొనియాడారు. శనివారం టీడీపీ పార్టీ ఆవిర్భావ సందర్భంగా 42వ వసంతాలు పూర్తి చేసుకుని 43వ సొంతం లోకి పార్టీ చేరుకున్న శుభ సందర్భంగా మండలంలోని ఓబుళపురం గ్రామంలో తెదేపా యువ నాయకుడు మళ్ళికేతి తాయప్ప, బిబిఆర్ ఆధ్వర్యంలో (బెలగల బసవరాజు) ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెరిదేరి మహేష్ , కందూరు తిప్పేస్వామి, కొడాలి వన్నూరు స్వామి, డార్లింగ్ బసవరాజు, శివప్ప, బెనకల తిప్పేస్వామి, నీలకంఠ గౌడ, మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రంగులతో ముత్యాలమ్మ దేవాలయం ముస్తాబు..





**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం నందు అంబేద్కర్ కాలనీ యందు తాతల నాటి కాల మున నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయం పాతబడి చాలా అధ్వానంగా తయారు కావడంతో, ఆ కాలనీ యందు ఉన్న ఎస్సీ కాలనీ యువకులు, పెద్దలు కలిసి తెలుగు దేశం పార్టీ అనంతపురంజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిని సంప్రదించగా, ఆయన సూచన మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే పయ్యావుల శ్రీనివాసులు ఆ దేవాలయము నకు కావలసిన సదుపాయ ములన్నియు వెంటనే సమకూర్చడం జరిగినదని, ముత్యాలమ్మ దేవాలయం ఆవరణము అంతయు సిసి రోడ్లు వేయడం, దేవాలయం పై కప్పు అంతయు కాంక్రీట్‌తో ఫ్లోరింగ్ వేయించడం జరిగినది, తర్వాత నూతన ఉగాది సంవత్సరం సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయమును రంగులతో దేవాలయమం తయు సర్వాంగ సుందరంగా అలంకరణ చేయు యుద్ధం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీవాసులు తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు మాట్లాడుతూ ముత్యాలమ్మ దేవాలయమునకు అన్ని సహాయ సహకారాలు అందించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు అందించిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని వారు సంతోషాన్నివ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నో హోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసింహ స్వామి మూలమూర్తికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భాజా భజంత్రీలు నడుమ ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. తదనంతరం నరసింహ స్వామికి ప్రాకారోత్సవం జరిపి, సతీ సమేత నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావు, రామకృష్ణ, సత్య, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు చెత్తను పారివేసిన యువకుడు

### మున్సిపల్ సిబ్బంది నిరక్ష్యం వల్లనే.. ఇలా చేశా...




**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన హర్షవర్ధన్ అనే యువకుడు సంచిలో చెత్తను తీసుకొచ్చి శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు పడవేసిన ఘటన పట్టణంలో సంచలనం రేపింది. రాయదుర్గం పట్టణంలోని మొల్కల్మూర్ రోడ్డులో తన ఎలక్ట్రిక్ షాప్ ముందు గత 5 నెలలుగా చెత్తను ఊడ్చడం,శుభ్ర పరచడం చేయకపోవడంతో ఆందోళన చెంది,తన దుకాణం ముందు ఉన్న చెత్తను తీసుకెళ్లి మున్సిపల్ కార్యాలయం ముందు పడవేయడం తో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ యువకుడు మీడియా తో మాట్లాడుతూ తన షాపు ముందు చెత్తను ఊడ్చడం లేదని పలు మార్లు మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం తోనే సహనం కోల్పోయి చెత్తను వేసినట్టు పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల మున్సిపల్ సిబ్బంది కక్ష ధోరణితో వ్యవహరిస్తే ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నానని ఆ యువకుడు తెలిపడం శోచనీయం.

## న్యూఢిల్లీలో తాడిపత్రి మున్సిపాలిటీకి గుర్తింపు..!

### - కమిషనర్ సబ్బి శివరామకృష్ణను వరించిన రజిత పురస్కారం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మునిసిపాలిటీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా గుర్తింపు లభించింది. తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివ రామ కృష్ణ ప్రఖ్యాత 100వ స్కోచ్ అవార్డుల వేడుకలో శనివారం వెండి అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు న్యూఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపాలిటీలో ప్రభుత్వ వ్యవస్థ, ప్రజాసేవలో చేసిన అసాధారణ కృషిని గుర్తించి అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డును సాలిడ్ వ్యర్థ సేకరణ మరియు నాశన పద్ధతుల విభాగంలో పొందారు. తాడిపత్రి మున్సిపాలిటీ స్థిరమైన వ్యర్థ నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మరియు పర్యావరణ పరిరక్షణ రంగంలో చేసిన సేవలకు ఈ అవార్డు అందుకొని, ఇతర మున్సిపాలిటీలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా సబ్బి శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి,తాడిపత్రి శాశన సభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి,మునిసిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజల సహకారంకి తో ఈ గుర్తింపు వచ్చిందన్నారు.పారిశుద్ధ్య కార్మికుల కృషి తో తాడిపత్రిని మరింత శుభ్రంగా మరియు ఆకర్షణీయంగా మార్చడంలో కృషి చేస్తున్నారు. మేము పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ అభివృద్ధి వైపు మా ప్రయత్నాలను కొనసాగించేందుకు సిద్ధంగా ఉంటాము అని తెలిపారు.

## నెట్టికంటుడి దర్శనం..

# కొండంత ధైర్యం

### ఆ నామం జపిస్తే చాలు పీడపిశాలకే భయం

**ఉగాది ఉత్సవం అంతులేని సంబరం**

**కసాపురం ఆలయంలో నేటి నుంచి ఉగాది, శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం**

**భక్తులతో కిటికిటలాడునున్న హనుమాన్ ఆలయం**

**స్వామి దర్శనం కోసం 35వేల మంది భక్తులు వస్తున్నట్లు అధికారుల అంచనా**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ విస్వావసునామ తెలుగు సంవత్సర ఉగాది మరియు శ్రీరామనవమి ఉత్సవాలు నేటి నుంచి ఘనంగా ప్రారంభం అవుతున్నాయి. ఇందుకుగాను ఆలయ అధికారులు భక్తాదుల కోసం అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నారు.

**ఆలయంలో జరిగే ఉత్సవ వివరములు :** స్వస్థశ్రీ విశ్వావసునామ సంవత్సరం చైత్ర శుద్ధ పాద్యమి అనగా నేటి తెల్లవారుజామున నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సుప్రభాత సేవ మహాభిషేకం స్వర్ణవజ్రకవచ అలంకరణ విశేష పుష్పాలంకరణ ప్రాత:కాల అర్చన సుందరకాండ వేద పారాయణములు మధ్యాయినిక అర్చన మహానివేదన మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు జరుగుతాయి. అంతేకాకుండా సాయంత్రం పంచాంగ శ్రవణము అనంతరం శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ ఆంజనేయస్వామి వార్లను గరుడ వాహనము పై గ్రామోత్సవం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల నుండి రతంగ హోమము సంప్రోక్షణ బలిహరణ విశేషాలంకరణతో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత శ్రీ ఆంజనేయ స్వామి వార్ల రథోత్సవం ఘనంగా జరపబోతున్నారు. మంగళవారం రాత్రి 7గంటలకు శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవాలయం వద్ద ఆంజనేయ స్వామి వారిచే లంక దహనోత్సవము అర్చన వేదగోస్టి మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఏప్రిల్ 6 తేదీన శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి శ్రీ సీతారామచంద్రస్వామి వాళ్ళ తిరు కళ్యాణోత్సవము అత్యంత వైభవంగా దేవాలయ వేద పండితులు అర్చక స్వాముల వేదమంత్రాలు చరణ మధ్య నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు.



### భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తాం

ఈ సంవత్సరం ప్రతి సంవత్సరం కంటే ఈసారి భక్తులు అధిక సంఖ్యలో దాదాపు 30 వేల మంది వస్తున్నట్లు అంచనా వేశాం. వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుం డా అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నాం. భక్తులకు ఎక్కడ ఏ సమస్యలు రాకుండా చూస్తాం.

**- కే వాణి, ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వాహణాధికారి**

## రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం ఒక ప్రకటనలో ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. విశ్వా వసు తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన్ని రాష్ట్ర ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర మంత్రి కేశవ్ ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగు లోగిళ్లన్నీ పండుగ వాతావరణంలో కళకళలాడుతూ, అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను కలగజేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి, అన్ని పంటలు సమృద్ధిగా పండి మంచి దిగుబడిని సాధించాలని, అన్నదాతలకు ఆర్థికంగా కలిసి రావాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలు ఉగాది పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మరోసారి యావన్మంది ప్రజానీకానికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## పేద బడుగు బలహీనల కోసం ఆవిర్భవించిన పార్టీ టిడిపి

### - క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** పేదల బడుగు బలహీన ప్రజల కోసం ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మాజీ సర్పంచ్ అనంతరాజులు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవదినోత్సవం ను కణేకల్ మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కలేకుర్తి లాలేప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆగిన సంక్షేమాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరుగులు పెడుతుంది అన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరవేసి కేక్ కట్ చేసి పార్టీ దినోత్సవం ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనందరాజులు, ఫక్రుద్దీన్ సాబ్, వేలూరు మరియప్ప, లాలెప్ప, సుదర్శన్, మిల్ చంద్ర, అనిల్, గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక ఎర్రిస్వామి కట్ట వద్ద ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ పార్టీ రాష్ట్రానికి అందించిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ కన్వీనర్ రంగనాథ్, మండ్లి చెరువు కమిటీ చేర్మెన్ రామమూర్తి నాయుడు, టీడీపీ నాయకులు పెద్ద నర్సింహాప్ప, బసప్ప, మల్లికార్జునప్ప, బేల్దారి వెంకటేశులు, వై బి ఓబయ్య, తాహిర్ బాషా, మఠం అనిల్, సత్యనారాయణ, వందలాది మంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక వనరుల కలయిక సమావేశం



**తాడపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు స్థానిక వనరుల కలయిక సమావేశం అగ్రో 2024-25 లో భాగంగా నిర్వహించబడింది.రెండు వందల మంది రైతులు ప్రాజెక్టు అమలు, కార్బన్ క్రెడిట్స్, పర్యవేక్షణ, ఒప్పందాలు, విస్తరణ ప్రయోజనాలు, శిక్షణల గురించి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామాలకు కార్పొరేట్ మద్దతు లభించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు, ఇంకా చాలామంది రైతులకు ఈ రకమైన కార్యక్రమాలు అవసరం ఉందని అభిప్రాయపడ్డారు , సేట్రీస్ రూరల్ హెడ్ మహీధర్ రెడ్డి, బోటని అధ్యాపకురాలు సుశీల సమావేశంలో పాల్గొన్నారు. హ్యాండ్స్ సీఈఓ, డ్రిప్ ఇరిగేషన్ ప్రయోజనాలను వినియోగించుకోవడం, అడవి జంతువుల దాడులను నివారించడానికి బయోఫెన్సింగ్ పద్ధతిని ఆచరించడంపై ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి లో అటవీ శాఖాధికారులు, సే ట్రీస్ , రూరల్ హెడ్ మహిదర్ రెడ్డి, రీజినల్ మేనేజర్ మనోహర్, ప్రోగ్రాం మేనేజర్ పీరవాలి హాండ్స్ సీఈఓ యం.నారాయణస్వామి పీ.సి.ఓ.లు శివ, సురేష్ , భాగ్యలత హాజరయ్యారు.





# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

## – ఇద్దరికి తీవ్ర గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని ఆలమూరు రోడ్డులో ఉన్న గుడ్ చిల్డ్రన్ పాఠశాల వద్ద ద్విచక్ర వాహనాన్ని అరటి లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని ఆత్మకూరు మండలం బి యాలేరు గ్రామానికి చెందిన ఇస్మాయిల్, ఎర్రిస్వామి, రామకృష్ణ తమ ద్విచక్ర వాహనంలో అనంతపురం కు వస్తుండగా ఎదురుగా వచ్చిన అరటికాయలలోడుతో వెళుతున్న లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని 108 సహాయంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో రామకృష్ణ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎర్రి స్వామి ఇస్మాయిల్ ల పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజలకు చట్టాలపై అవగాహన ఉండాలి

## – అదనపు జిల్లా న్యాయమూర్తి శైలజ



లేపాక్షి ,మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన ఉండ డమే కాకుండా, మహిళల భద్రతకు చట్టాలు ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో ప్రభుత్వం అందిస్తున్న చట్టాల ద్వారా మెరు గైన అవగాహన కలిగి ఉండాలని హిందూ పురం అదనపు జిల్లా న్యాయమూర్తి కంపల్లే శైలజ తెలిపారు. శనివారం సాయంత్రం మండలం లోని కుర్ల పల్లి, శిరివరం గ్రామా ల్లో న్యాయ అక్షరాస్య త శిభిరంను నిర్వ హించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ పిల్లలపై ఆత్యాచార ఫోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని పేర్కొ న్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కక్షసాధింపు లేకుండా, ప్రశాం తమైన వాతావరణం లో ప్రజలందరూ జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపిడిఓ నరసింహ మూర్తి, ఏజిపి శ్రీనివాసరెడ్డి, న్యాయ వాదులు కళావతి, ఫణిభూషణ, మురళీ, రవిచంద్ర, ఈశ్వర్, ఏఎస్ఐ షర్ఫుద్దీన్, ఏపిఎం జయచంద్ర, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వం

## – 2,000 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందచేసిన మంత్రి సవితమ్మ

## – ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ తోఫాని అందజేస్తున్న మంత్రి సవితమ్మ



పెనుకొండ మేజర్ న్యూస్: మైనార్టీలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంత్రి సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు పెనుకొండ పట్టణంలోని 2,000 మంది నిరుపేద ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను అందజేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖ మంత్రి సవితమ్మ ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ అధికారం ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రతి ఏటా మా నాన్న ఎస్ రామచంద్ర రెడ్డి గారి పేరు మీద ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నామని మంత్రి సవిత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మైనార్టీలకు అభివృద్ధికి పెద్ద పీట వేశారని, మైనార్టీలకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.బడ్జెట్లో 5,434 కోట్లు కేటాయించిందని మంత్రి సవిత అన్నారు. పిఎం జన్ వికాస్ కోసం 560 కోట్లు ముస్లిం మైనార్టీల స్వయం ఉపాధి కోసం 173 కోట్లు ఇమామ్లు మౌజముల వేతనాలకు 90 కోట్లు ,హజ్ యాత్రికులకు 14 కోట్లు కేటాయించిందన్నారు.ఇమామ్ లకు 10,000 మౌజమ్ లకు5,000 రూపాయల నెలసరి వేతనం కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేశారని ముస్లిం మైనారిటీ కు జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని గత ఐదేళ్లలో ఇమాములు మౌజములకు మసీదు మదరసాలకు ఇవ్వాల్సిన నిధులు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. 2014 -19 టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన రంజాన్ తోఫా,మైనారిటీ కార్పొరేషన్ నిధులు వైసిపి ప్రభుత్వం రద్దు చేశారన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం పుట్టపర్తి సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో పతాకాన్ని ఆవిష్కరించారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలలో పండ్లు బ్రెడ్లు, స్వీట్లు పంపిణీ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, నందమూరి తారక రామా రావు 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ప్రభంజనం సృష్టించిన పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశం పార్టీ



అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలన ఎలా ఉంది ప్రస్తుత పాలన ఎలా ఉందో ప్రజలకు అర్థమై ఉంటుందన్నారు. తారక రామారావు ఆశయ సాధన కోసం మనమంతా పాటుపడాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. అక్కడి నుంచి గణేష్ సర్కిల్లో ఉన్న పట్టణమైన నిరాశ్రయుల వసతి గృహంలో వృద్ధులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.

# ధర్మవరంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

## – టీడీపీ జెండాను ఆవిష్కరించిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం మేజర్ న్యూస్: టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. శనివారం ముందుగా ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీనగర్ పార్టీకార్యాలయం ఎదుట టీడీపీ జెండాను ఆవిష్కరించి, పార్టీ నినాదాలు మధ్య ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ....పార్టీ ఆవిర్భావానికి ముందు తరువాత పరిస్థితులను పూర్తిగా విశ్లేషిస్తూ ప్రతిపేదోడికి కూడు, గుడ్డనినాదంతో పార్టీని ఏర్పడిన తరువాత అతి సామాన్యులకు సైతం రాజకీయ అవకాశం కల్పించి ప్రజా చైతన్యానికి పెద్దపీట వేసినది ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్



కమతం కాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, మాజీ జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, నాయకులు మద్దిలేటి, భీమినేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, చింతపులుసు పెద్దన్న, అంబటి సనత్, రాంపురం శీన, వల్లపు రవీంద్ర, బొట్టు కిష్ట, గవ్వల నారాయణస్వామి, విజయ సారథి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# పీ4 విధానంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

## – ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలలో ఆర్థిక అసమాన తల తొలగించి చేయూతనిచ్చి జీరో పేదరికం మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీ 4 విధానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్ కోరారు. శనివారం స్థానిక ఎన్జీవో హోమ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీ 4 ( 4) పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ ) విధానం ఈ ఏడాది జనవరి 12న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించి ప్రజల నుంచి ప్రతి ఒక్కరి సలహాలు, సూచనలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారని తెలిపారు. పీ 3 ( పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ ) , తాజా పీ4 ( పి-4 ) విధానం కింద చేపట్టే అన్ని రకాల ప్రాజెక్టులలో ఎస్సీ ,ఎస్టీ, బిసి కులాల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. తద్వారా రాజ్యాంగ లక్ష్యాల ప్రాథమిక హక్కుల్లో భాగమైన ఆర్థిక సమానత్వం నెరవేరినట్టు అవుతుందని భావిస్తున్నామన్నారు. పి 3, పీ4 ఆధారంగా ప్రాజెక్టులు చేపట్టినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో మెజారిటీ ప్రజలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజల సొమ్ముతోనే పెట్టుబడులు పెడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఉంది. 2007 -12 సంవత్సరం మధ్య మాయావతి ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో పి త్రీ ( పీ -3) విధానం ప్రకారం ప్రభుత్వం చేపట్టిన అన్ని ప్రాజెక్టులలో ఎస్సీ, ఎస్టి బీసీ లకు రిజర్వేషన్లు కల్పించినది చారిత్రాత్మక నిజమన్నారు. ఇదే స్ఫూర్తితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా పీ 4 విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిటిఓ బి ఎన్ సుబ్బన్న పాల్గొన్నారు.



# ఉగాది పురస్కారాన్ని అందుకున్న విజయసాయి కుమార్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హైదరబాద్ కు చెందినా లిమయూర ఆర్ట్స్ అకాడమీ గత 35 సంవత్సరాలుగా అనేక సామజిక,కళ,సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ ప్రాంతాలలో సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందచేస్తున్నారు. ఈ క్రమం లో లిఅనంతపురంకు చెందిన సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ కు ఈ సంవత్సరం విశ్వావసు ఉగాది పురస్కారాన్ని హైదరాబాద్ లో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో ఎన్టీఆర్ కళాక్షేత్రం లోప్రముఖ సినీ, టి.వి ఆర్టిస్ట్, జబర్దస్త్ ఫేం కెవ్వు కార్తీక్,బుల్లి తెర మరియు వెండి తెర నటులు గురు ఆదిత్యనాథ రెడ్డి,ప్రత్యూష శిల్ప,తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు. గత 30 సంవత్సరాలుగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి నిత్యం వందలాది మందికి ఆకలి తీరుస్తూ వైద్య శిబిరాల ద్వార, గుండె ఆపరేషన్ ల ద్వారా ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతూ ఏ విద్యార్థి కూడా పేదరికంతో విద్య ఆపకూడదనే సంకల్పంతో ఎంతో మందికి విద్యాదానం చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటూ




, ఏ వ్యక్తి కూడ అనాథగా చనిపోకూడదనే సత్సంకల్పంతో ప్రతి నిత్యం ఎంతో మంది అనాథలు, అభాగ్యులుకు సేవలందిస్తున్నదుకు ఈ అవార్డు ను అందచేసారు. ఈ సందర్భంగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ భగవంతుని దయతో,ఎంతో మంది దాతల సహకారంతో ఈ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ అవార్డ్ కు కారకులైన వారందరికి సాయి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన టిడిపి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆధ్వ ర్యంలో వారి ఆకాంక్షల మేరకు రూపుదిద్దు కున్న పార్టీ తెలుగు దేశం అని శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పలురు నాయకులు పేర్కొ న్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినో త్సవ సందర్భంగా స్థానిక బస్ షెల్టర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు పాలా భిషేకం నిర్వహించి పూలమాలలు వేసి సంబరాలు నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, బాబి, తుమ్మల సూరి, చిన్నగాని నరసింహ యాదవ్, సూర్య శేఖర రాజు, చికెన్ తిరుపాల్, మహ బూబ్ పీరా, హేమలత, ఐ టీడీపీ రాజు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ కాలమానిని ఆవిష్కరణ



బత్తలపల్లి మేజర్ న్యూస్ : విశ్వహిందూ పరిషత్ తెలుగు సంవత్సర కాలమానిని శుక్రవారం బత్తలపల్లిలోని ఆ సంఘం సభ్యుల ఆధ్వరంలో ఆవిష్కరించారు. హిందూవులంత ఏకతాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ అధ్యక్షులు కేశవయాదవ్, మండల అధ్యక్షులు కొమ్మినేని వెంకటేశు, సమరసిత సేవా ఫౌండేషన్ అధ్యక్షులు గోపాల్, సభ్యులు: పవనకుమార్యాదవ్, చిరంజీవి, యోగానందచారి, ఈశ్వర్ చంద్రప్రసాద్, ప్రతాప్, శేఖర్, నారాయణ, కాశప్ప, ముసలప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టిడిపి ఆవిర్భవించింది



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ కేంద్రంలో శ్రీ రామాలయం వద్ద టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవంను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్ర పటానికి ఘనంగా నివాలర్పించారు. అనంతరం టిడిపి పార్టీ జెండాను సీనియర్ నాయకులు సీ.వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ,నాయకులు కాయల సురేష్ యాదవ్ ,మహేష్ యాదవ్ ,శివశంకర్ యాదవ్ ,శంకర్ రాయల్ ,జడేజా,కురుబ అంకన్న, వాల్మీకీ నారాయణ,డీలర్ వెంకట నారాయణ,గంగరాజు,బోయ విజయ్ ,బోయ నరేష్ ,నన్నసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన పైపు వృథాగా పోతున్న తాగునీరు పట్టించుకోని వాటర్ టెక్నీషియన్..



గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండల పరిధిలోగల తిమ్మాలాపురం గ్రామంలో శ్రీరామిరెడ్డి తాగునీటికి అమర్చిన పైపు పగిలిపోవడంతో తాగునీరు వృథా అయిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ..వేసవికాలం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి చుక్కనీరు దొరక్క అవస్థలు పడుతున్న సమయంలో శ్రీరామ రెడ్డి తాగునీటి పథకం ద్వారా వస్తున్న నీరు పైపు పగిలి వృథాగా పోతున్నాయని అందులో విధులు నిర్వహిస్తున్న వాటర్ టెక్నీషియన్ కు పైపు పగిలిన విషయాన్ని పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లిన కూడా ఈ విషయాన్ని పక్కన పెట్టి ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాడు సంబంధిత అధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి పగిలిన పైప్ లైన్ మరమ్మతులు చేయించి వృథాగా పోతున్న నీటిని అరికట్టి మా గ్రామానికి ఉన్న త్రాగునీటి సమస్యను తీర్చాలని అధికారులను కోరారు.

## ఏప్రిల్ 13న గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు..




రొళ్ల మేజర్ న్యూస్:మండల పరిధిలోగల దొమ్మరహట్టి గ్రామ సమీపాన గల డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాల యందు ఐదవ తరగతి మరియు ఇంటర్ ప్రవేశానికి ఏప్రిల్ 13న పరీక్షలు నిర్వహిస్తున్న ట్లు ప్రిన్సిపల్ మైలారప్ప తెలియజేశారు.ప్రవేశ పరీక్షకు హాజరయ్యే ఐదవ తరగతి విద్యార్థులకు ఉదయం పది గంటల నుంచి పన్నెండు గంటల వరకు ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల ముప్పై ని. వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పంచాయతీలలో రెపరెపలాడిన పసుపు జెండా



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండా రెపరెపలాడింది. శనివారం అన్ని పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు ఆయా పంచాయతీల కార్యాలయాల వద్ద మంత్రి సవితమ్మ ఆదేశాలతో పార్టీ 43 ఆవిష్కరణ దినోత్సవ సందర్భంగా జెండాలు ఎగరవేస్తూ తెలుగుదేశం పార్టీ బడుగుల పార్టీ అని అలాంటి పార్టీ జెండా ఎగురు వేసుకోవడం చాలా ఆనందంగా ఉందని పార్టీ నాయకులు తమ సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీలలో ఆయా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుళాయి పన్ను చెల్లించని వారిపై సచివాలయ సిబ్బంది కొరడా

**- సచివాలయ సిబ్బందితో ప్రజలు వాగ్వాదం - పన్ను చెల్లించలేదని కొళాయికనెక్షన్ కట్**

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని 25వ వార్డులో సచివాలయ సిబ్బంది ముక్కుపిండి పన్నులను వసూళ్లు చేస్తోంది. ప్రియాం కనగర్లో పన్ను కట్టని వారి ఇళ్లకు కొళాయికనెక్షన్లు కట్ చేస్తున్నారు. దీనిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో అధికారులు కూలి పనులకు వెళ్లి కుటుంబాలను నెట్టుకొచ్చే వారిపై ఒత్తిడి తీసుకురావద్దని సూచించారు. ఇది ఇలా ఉండగా 25వ వార్డు సచివాలయం లో సిబ్బంది ఒకరు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్టు స్థానికులు రవి, అంకన్న, చీమల రామాంజి, గడ్డం సూరి పేర్కొంటున్నారు. లక్షల్లో పన్నులు బకాయిలు ఉన్న వారిని వదిలేసి చిన్న చిన్న మొత్తాలు ఉన్న



పేదవారిపై ఒత్తిడి తెస్తూ పన్ను చెల్లించాలని లేకపోతే కుళాయి కనెక్షన్ కట్ చేస్తామని దురుసుగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం..

తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక రెడ్డి చావిడి వద్ద తెదేపా మండల కన్వీనర్ కూచి రాము, టిఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, ఉమ్మడి జిల్లాల సర్పంచ్ జిల్లా అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కూచి రాము ఆధ్వర్యంలో దివంగత నేత ఎన్టీఆర్ టెంకాయ కొట్టి నివాళులు అర్పించారుజై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ జై కొట్టారు అనంతరం వారు మండలంలోని సీనియర్ తెలుగుదేశం పార్టీ అభిమానులైన మమ్మసా తాడిమర్రి పాపా నాయుడు మోదుగులకుంట, కేశవ నాయుడు పిన్నదరి వీరు పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ పురోగతికి అహర్నిశం నిర్విరామంగా కృషి చేశారని ఈ సందర్భంగా వీరికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కలసి శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం ఆవిర్భావ



దినోత్సవం పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచి ఆ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లే పక్కిరారెడ్డి శివంపల్లి ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పక్కిరిగాళ్ళ గణేష్ ,ముసుగు శ్రీనివాసులు , మండల ఆర్యవైశ్య అధ్యక్షులు నిచ్చినమెట్ల గంగాధర గుప్త తెదేపా నాయకులు ముండిమడుగు వినోద్ భాస్కర్ గౌడ్ మురళి గౌడ్ అల్లే కుల్లాయి రెడ్డి రంగయ్య దాసరి నాగేంద్ర దాసరి నగేష్ నాగేంద్ర పాల్గొన్నారు.

## మైనా స్వామికి ఉగాది పురస్కారం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ప్రముఖ చారిత్రక మరియు పురావస్తు పరిశోధ కుడు, రచయిత మైనా స్వామిని రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారంతో సత్కరించనున్నది. ఉగాది సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందించిన పలువురు ప్రముఖులకు రాష్ట్ర ప్రభుత్వం 'కళారత్న' హంస పతకం మరియు ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాన్ని అందిస్తున్నది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగే ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు చేతుల మీదుగా మైనా స్వామి పురస్కారాన్ని అందుకుంటున్నారు. శాసన పరిశోధన, లేపాక్షి వీరభద్రాలయ సముదాయానికి సంబంధించి విశేషంగా పుస్తకాల ముద్రణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని సాంఘిక సేవా విభాగంలో పురస్కారాన్ని అందిస్తున్నట్టు సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్ మల్లికార్జున మైనా స్వామికి నేటి సాయంత్రం తెలిపారు. విజయనగర సామ్రాజ్యంపై విస్తృతంగా పరిశోధన చేస్తున్న మైనా స్వామి గుర్తింపునకు నోచుకోని, అపరి స్మృతంగా ఉన్న నూటికి పైగా శాసనాలను ఆయన బాహ్య ప్రపంచానికి తెలియజేశారు తెలుగు కన్నడ సంస్కృత భాషల్లో శాసనాలను ఆయన పరిష్కరించారు. మైనా స్వామికి పురస్కారం లభించడం పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పలువురు రచయితలు పరిశోధకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం పాలస ముద్రం గ్రామంలో శనివా రం దివంగత నేత కీర్తిశేషు లు ఎన్టీ రామారావు స్థాపిం చిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా, ఐటీ శాఖా నారా లోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ , హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి ఆదేశాల మేరకు పాలసముద్రం గ్రామ పంచాయితీలో తెలుగుదేశం పార్టీ జెండాను టిడిపి నాయకులు ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వాల్మీకి సాధికారిక మెంబర్ చంద్ర, క్లస్టర్ ఇన్చార్జి మనోహర్, పంచాయితీ కన్వీనర్ జయచంద్ర రెడ్డి, తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు మూర్తి, గంగాధర్, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కొలిమి సుబహన్, సంజీవప్ప, రామలింగారెడ్డి, అశ్వర్థ నారాయణ, సన్నీ, భజంత్రి రామంజి, ఇర్షాద్ (డీలర్), యువ నాయకులు బాబా, వెట్టి మల్లి, శంకర్, సుధాకర్, చైతన్య, అశోక్ గంటన్న, లక్ష్మి నారాయణ, నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజి, కా అంజి, వెంకటేష్, రాగిమాకుల పల్లి బాలు, నాగరాజు, వెంకటేష్ కాటేపల్లి, ఓబులేసు, పెనుకొండ గోపి, కొట్టూరు లక్ష్మి నారాయనప్ప, రామరాజు వడిగేపల్లి పంచాయితీ నాయకులు హరీష్ రెడ్డి, సుబ్రమణ్యం వెంకటేష్ పాల్గొని ఎన్.టీ. ఆర్ చిత్ర పటానికి పూజలు నిర్వహించి జై తెలుగు దేశం నినాదాలతో హోరెత్తించారు.

# మురుగు నీటి సమస్యను పరిష్కరించిన టిడిపి నాయకులు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ :గ్రామ మేజర్ పంచాయతీ నందు బాలాజీ నగర్ లో జెసిబి ద్వారా మురుగు నీటి సమస్యని టిడిపి నాయకులు పరిష్కరించారు. శనివారం హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, పట్టణ కన్వీనర్ వడ్డే సూరి బాలాజీ నగర్ లో మురుగనీరు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వచ్చిన కథనాలు తెలిసిన సమాచారం మేరకు అక్కడికి చేరుకుని వెంటనే జెసిబి ద్వారా మురుగునీరు వెళ్లడానికి మార్గం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. వారితో పాటు కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.



## ముగిసిన పోషణ బి పడాయిబి శిక్షణ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్య కర్తలకు రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో ఆఫీస్ నందు శిక్షణ తరగ తులు ముగించారు. కదిరి సిడిపిఓ రాధిక మాట్లాడుతూ మొదటి రోజు చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్ప డం, మేదశక్తి పెంపొందించడం శిక్షణ ఇచ్చారు. రెండవ రోజు పోషణపై అంగన్వాడి కార్యకర్తలకు మెల కువలు నేర్పించ డం , మూడవ రోజు 0.3 సంవత్సరాల నుంచి దివ్యాంగుల పిల్లలకు గుర్తించడం వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసి డిఎస్ సూపర్వైజర్లు నరసమ్మ, లక్ష్మి, మౌలాబి అంగన్వాడీ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో టిడిపి ఆవిర్భావ వేడుకలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని శనివారం పట్టణంలోని 20వ వార్డు నందు అవార్డు మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతురావు ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే పేద ప్రజల సంక్షేమం కోసమే అని తెలియ జేయడం జరిగిందిపై కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీలో శనివారం 43వ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండాలను ఎగర వేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగల్ విండో అధ్య క్షులు వెంకటర మణారెడ్డి ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, సర్పంచ్ లు శివప్ప నాయుడు, చంద్ర, దోనికొండ ఆనంద్, నరసిం హులు (చిన్నోడు),అ క్రమ్ బాషా, రమ ణారెడ్డి , బాబుద్దీన్, బోర్ వెల్స్ రవి,సాకే పవన్ కుమార్, హేమంత్ రెడ్డి, బావుద్దీన్, నాగరాజు, పలువురు నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు

తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ 42 సంవత్సరాలు పూర్తి చేసుకొని 43లోకి అడిగేడుతున్న సంద ర్భంగా మండలంలోని తనకల్లు కొక్కంటి క్రాస్, దిగువ తెట్లపల్లి మల్రెడ్డిపల్లి, గేమేనా యక్ తాండ, రెడ్డివారి పల్లి, టి.సదుం, చీకటి మానిపల్లి, ముండ్ల వారిపల్లి, సిఆర్ పల్లి, ఈ తోడు తదితర గ్రామాలలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ జెండా ఎగరవేసి, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలు నినాదాలు చేస్తూ ఆవిర్భవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి,అశ్వర్థ కుమార్, మహిళా కన్వీనర్ తోట సరో జమ్మ, సర్పంచ్ కాంతమ్మ, మండల వైస్ కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, ఆనంద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, కావిడి ప్రవీణ్ కుమార్, సోంపాలెం నాగ భూషణం, ప్రభాకర్ రెడ్డి, అరటికాయల రవి, పీజీ మల్లికార్జున ఉత్తన్న నాయక్ గోవిం దు, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, శ్రీధర్ రెడ్డి నారాయణరెడ్డి దస్తగిరి, పేపర్ మా భాష, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, దేగానివారిపల్లి శంకర్ నాయుడు, చిన్నప్ప, చందరప్ప, కుళ్లాయప్ప, ఓబులేసు, రమణ, మస్తాన్,ఈ తోడు కిష్టప్ప, చంద్రశేఖర్ రెడ్డి హరి నాయక్, అమర్నాథ్ రెడ్డి, వెంకటేశు, పురుషో త్తమ రెడ్డి ,సుబ్బారెడ్డి, అనిల్ రెడ్డి , జయచంద్ర, మస్తాన్ , నరసింహులు, హరీష్, బాగేపల్లి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ రమణయ్య, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, ఆదినారాయణ, కిష్టప్ప, ఈశ్వర్ రెడ్డి, చిన్నకృష్ణ, నాగరాజు, జిలాన్ భాష, మహేష్, లక్ష్మన్న, వెంకటప్ప, నల్లప్ప, దొడ్డప్ప, చిన్న వెంకటప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు నాయక్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, బాలాజీ నాయక్, నాగరాజు, గోపాల్ రెడ్డి, వెంకటరమణ, భాస్కర్ నాయక్, మహేష్ నాయక్, శ్రీధర్ రెడ్డి, సి ఆర్ పల్లి శ్రీనాథ్ రెడ్డి ,రామకృష్ణ శ్రీనివాసులు, సోమశేఖర, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సుపరిపాలన అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లో పార్టీ మరింత ముందుకు**

**- కోటి సభ్య త్వాలు కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ టిడిపి**

**- టిడిపి ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజలకు సుపరిపాలన అందిం చాలన్న ఉద్దేశంతో టిడిపి వ్యవస్థాప కులకు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపిం చారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలి పారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకను పురస్కరిం చుకొని పట్టణంలోని మున్సిపల్ కార్యా లయం వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట మాట్లాడు తూ రాష్ట్రంలో డబ్బు, దౌర్జన్యాలకు కాలం చెల్లిందని 2024 ఎన్నికల్లో ఇవే పద్ధతులను అనుస రించిన వైసీపీకి ప్రజ లు చమరగీతం పాడినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజ అభివృద్ధి, కోసం ప్రజల అభివృ ద్ధికై , ప్రాంతాల అభి వృద్ధి కోసం నిరంతరం తపిస్తున్నారని తెలిపారు. ప్రజల కష్ట,నష్టాలను ఆలోచన చేస్తూ వారి బాగోగుల కోసం పాటుపడుతున్నట్లు వివరించారు. దేశంలో కోటి సభ్యత్వాలు కలిగిన ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని, మంత్రి నారా లోకేష్ కృషి కారణంగానే తెలు గుదేశం పార్టీ మీ ఘనత సాధించినట్లు పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు కార్యకర్తల సంక్షేమం నిధి ఏర్పాటు చేశా రని, అలాగే ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్, ఎన్టీఆర్ వైద్య సేవలు అంది స్తూ చరిత్రలో ఏ పార్టీ ఇలా కార్యకర్తలకు సేవ చేసిన పార్టీ లేదని ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమైంది అన్నారు. చంద్రబాబు నాయుడు నాయక త్వంలో కార్యకర్తలు, నాయకులను ఎప్పుడు విస్మరించలే దన్నారు. గడిచిన 10 నెలల్లో కదిరి నియోజ కవర్గంలో లా అండ్ ఆర్డర్ ను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని, తప్పు చేసిన వారికి శిక్ష పడాల న్నారు. కులం, మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే లచ్చు మాట్లాడడం ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. నియోజక వర్గంలో నిరుద్యోగ యువత , పేదరికం రూపుమాపడానికి కృషి చేస్తున్నామని, అలాగే ముస్లిం, బీసీ, ఎస్సీ , ఎస్టీల అభివృ ద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో కదిరి ప్రాంత అభివృద్ధితో పాటు మనమంతా టిడిపి పార్టీ జెండాను పతాక స్థాయిలో ఉండేలా ప్రతి ఒక్క కార్యకర్త ముందుం డాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపుని చ్చారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, బండారు మనోహర్ నాయుడు, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కె.ఎస్ బాహావుద్దీన్, బంగారు కృష్ణమూర్తి, రాజశేఖర్ బాబు, చంద్రశేఖర్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలు గుదేశం పార్టీని స్థాపిం చి నేటికి 43 వసం తాలు పూర్తి చేసు కున్న సందర్భంగా మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు శనివారం బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగర వేశారు. ఈ సందర్భం గా టిడిపి నాయకులు మాట్లాడుతూ కూడు, గూడు,గుడ్డ నినా దంతో పేద ప్రజల కోసం స్థాపించిన తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో 43 వసంతాలు పూర్తి చేసుకుందని, పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ కి దక్కుతుందనివారు కొనియాడారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలిపారు ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహి ళలకు ఆస్తిహక్కు విప్లవాత్మక సంస్క రణలు ప్రవేశపెట్టారు. వృద్ధులు, వితంతు వులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దండే రవి, శ్రీరాములు నాయుడు, వంకమద్ది నరసింహులు, కేపీ అంజనప్ప నాయుడు, దండే గంగ శేఖర్, దండోరా రెడ్డప్ప, అజంతుల్లా,నరసింహారెడ్డి, చమన్ మౌలా, గంగులప్పా, సుధాకర్, ఇంతియాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపాలో చేరిన కౌన్సిలర్లు, నాయకులు



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద శనివారం పట్టణానికి చెందిన కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర, ప్రియాంక ఈశ్వర్, విక్రమ్ టైలర్ అదేవిధంగా పలు కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీలోకి చేరారు. కౌన్సిలర్లను నాయకులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్సీ వారికీ పసుపు కండువా కప్పి పార్టీలోకి వారు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వంలో ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గ మరియు పట్టణ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారనివారు తెలిపారు.ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాలన మెచ్చి వారి అడుగుజాడల్లో నడవాలని ఉద్దేశంతో తెదేపా పార్టీలో చేరామని కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర, ప్రియాంక ఈశ్వర్ తెలిపారు.. గత వైసిపి ప్రభుత్వ పాలనలో కౌన్సిలర్లుగా ఉన్నా కూడా ప్రజలకు న్యాయం చేయలేకపోయామని, ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోయామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు, కన్వీనర్లు, టిడిపి సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకుంటా..

## – నన్ను ఆదరించిన దుర్గం ప్రజల రుణం తీర్చుకుంటా.. – టీడీపీ ఆవిర్భావ దినోత్సవం లో ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆపదలో పార్టీ జెండమోసిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోటానికి ప్రతి క్షణం పని చేస్తానని , అలాగే గత ఎన్నికల్లో నన్ను ఆదరించిన దుర్గం ప్రజల రుణం తీర్చుకుంటా అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. ఆర్థిక ఇబ్బందుల నుండి కార్యకర్తలను గట్టెక్కించటానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయదుర్గంలోని పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పులమాలలువేసి ఘననివాళి అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఫంక్షన్ హాలులో పార్టీ నాయకుల, కార్యకర్తల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఎంపిక చేసిన పార్టీ సీనియర్ నేతలను శాలువా, మొమెం టోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర రాజకీయాలను



మార్చుతున్న బలమైన రాజకీయ శక్తిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి 1982 మార్చి 29నలో అంకురార్పణ జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, ఇతరత్రా వెనుకపడ్డ తరగతుల వారిలో ఓ రాజకీయ చైతన్య స్ఫూర్తిని స్వర్గీయ నందమూరి తారక రామారావు తీసుకొచ్చారన్నారు. ప్రజాక్షేత్రంలో తిరుగులేని రాజకీయ శక్తిగా తెలుగుదేశం పార్టీని నడిపించటానికి ఎన్టీఆర్ తన శేష జీవితాన్ని దారపోశారన్నారు. అంచెలంచలుగా ఎదిగి నేడు చంద్రబాబు నాయకత్వం లో దేశంలోనే గొప్ప రాజకీయ శక్తిగా ఎదిగిందన్నారు. 2024లో తిరుగులేని మెజార్టీతో గెలిపించారన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ పని చేస్తోందన్నారు. వెనుకపడ్డ రాయదుర్గం నియోజవర్గాన్ని అభివృద్ధి చేయటమే తన ముందున్న లక్ష్యమన్నారు. ప్రతి కార్య కర్తకు అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖాల్లో పలుపంచుకొంటానని హామీ ఇచ్చారు. కార్యక్ర మం లో టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి మురడి అంజన్న బ్రహ్మోత్సవాలు

## ఏప్రిల్ 1న బహ్మో రథోత్సవం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మురడి ఆంజనేయస్వామి బ్రహ్మోత్స వాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధి కారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం స్వామి వారికి సుప్రభాత సేవతో మొదలుకొని పంచామృత అభిషేకం, వెండి కవచ అలంకరణ, ఆకు పూజ, పుష్పాలంకరణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగాలు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండో రోజు సోమవారం స్వామివారి గ్రామ పల్లకి గ్రామ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ మంగళవారం బ్రహ్మరథోత్సవం, బుధవారం లంక దహనం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో నరసింహారెడ్డి, స్థానిక తెదేపా నాయకుడు ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్ మాట్లాడితు గత ప్రభుత్వం కన్నా ఈ కూటమి ప్రభుత్వంలో భక్తులకు అసౌక్యం



కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.. మురడి ఆంజనేయ స్వామికి ఆంధ్ర తో, పాటు కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. భక్తులకు ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు



చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుం డా రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ పర్యవేక్షణలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బందోబస్తు నిర్వహిస్తామన్నారు.

# రైతులకుఆదాయం కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి..

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: రైతులకు అదనపు ఆదాయం కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాల,డ్వామా,గ్రౌండ్ వాటర్, మార్కెటింగ్ శాఖతో పాటు వివిధ శాఖల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ పంటలలో టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడా నికి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మండల వారీగా రైతుల కేస్ స్టడీ నివేదికలను సమర్పించాలన్నారు. ఉద్యానవన పంటలలో డ్రోన్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలి, ప్రతి రైతు ఎంత పంటను పండిస్తాడు ఎంత ఉత్పాదకత ప్రయోజనాలు పొందుతాడు ఆ సమాచారం మండల వారీగా నివేదికలు సమర్పించాలన్నారు.



# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్ టీఎస్ చేతన్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు ఉన్న ఈవీఎం యంత్రాలు, వివిప్యాట్ భధ్రపరిచే గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భధ్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఎప్పటి కప్పుడు ఈవీఎం, వీవీప్యాట్ గోడంను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ తనిఖీ జరిగింది అని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం ఎమ్మార్వో నటరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఖలీమ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వినయ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, సాకే ఓబులేష్, టిడిపి పార్టీ ప్రతినిధి ఫక్రుద్దీన్, జనసేన పార్టీ ప్రతినిధి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి


ఉగాది మరియు
శ్రీరామనవమి శుభాకాంక్షలు
30-03-2025 చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం 'పంచాంగ శ్రవణం'
31-03-2025 చైత్ర శుద్ధ విదియ సోమవారం "రథోత్సవము"
01-04-2025 చైత్ర శుద్ధ తదియ మంగళవారం
'లంకాదహనోత్సవము(బాణసంచా వేడుక)'
06-04-2025 చైత్ర శుద్ధ నవమి ఆదివారం 'శ్రీరామ నవమి'
శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల "తిరుకళ్యాణోత్సవము"
కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి భక్తులకు
అధికారులకు, అనధికారులకు, గ్రామ ప్రజలకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది
మరియు శ్రీరామ నవమి శుభాకాంక్షలు
శ్రీమతి కె.వాణి M.Sc., B.Ed.,
ఉపకమీషనర్ & కార్యనిర్వహణాధికారి

# పేదల చెంతకే నిత్య సురభి..





**ఉగాది, రంజాన్ సంతోషంగా జరుపుకోవాలని నిత్యవసర సరుకులు పంపిణీ...**

**స్వయంగా వెళ్లి అందజేసిన ఇంజనీర్ దంపతులు నిర్మల మురళి, పురుషోత్తమ మురళీకృష్ణ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యం వివిధ సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు విశేష సేవలు అందిస్తున్న నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమ నిర్వాహకులు నిర్మల మురళి పేదల చెంతకే నిత్య సురభి ద్వారా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని వివిధ కాలనీలలో నివసిస్తున్న పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. దాదాపు రూ. 20 వేల ఖర్చుతో 20 హిందు, ముస్లిం పేద కుటుంబాలకు సరుకులను అందించారు. వివిధ కాలనీలలో సరుకులను ఆటోలో తీసుకొని పేద కుటుంబాలను ఎంపిక చేసుకొని, వారి జీవన విధానాన్ని పరిశీలించి నిత్యవసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ఉగాది – రంజాన్ పండుగలను సంతోషంగా చేసుకోవాలనే మంచి సంకల్పంతో నిత్యసురభి, పుట్టినిల్లు ఆశ్రమం నిర్వాహకులు సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ, దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఆపదలోను, అవసరంలోను ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు సహాయం చేయాలని కోరారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ కు దాతల సహకారం మరువలేనిదన్నారు. ముందుగా ట్రస్ట్ సభ్యులకు, ప్రజలకు ముందుగా ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తినే దైవంగా భావించి పనిచేస్తున్నాం..వైద్య సిబ్బంది



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా విలేజ్ హెల్త్ క్లినిక్ లలో తరిమెల పీహెచ్ సీ కి సంబంధించిన వైద్య సిబ్బంది అంతా తమ వృత్తినే దైవంగా భావిస్తూ పని చేస్తున్నామని వైద్య సిబ్బంది మేజర్ న్యూస్ కు తెలియజేశారు విలేజ్ హెల్త్ క్లినిక్ మండల అధికారి తనిఖీకి వచ్చినప్పుడు తాము తమ విధులలోనే ఉన్నామని వారు తెలియజేశారు.తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తాను తాండా గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంహెల్ హెచ్ పీఓ దివ్యభారతి మాట్లాడుతూ తాను తనతో పాటు ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి శింగనమల గ్రామంలోని ఎస్సీ కాలనీలో 35 కుటుంబాలకు ఇంటింటి క్యాన్సర్ ,దీర్ఘకాలిక వ్యాధుల పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు.తాము తమ విధులలోనే వున్నామని తెలియజేశారు. మరో ఆశా కార్యకర్త రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యం కోసం బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారని తెలియజేశారు.ఎఎన్ఎం శైలజా మాట్లాడుతూ తాను తరిమెల పీహెచ్ సీ లో నిర్వహించిన సెక్టార్ మీటింగ్ కు హాజరైనట్లు తెలియజేశారు.తామంతా ప్రజలకు వైద్య సేవలు అందించడం ఒక వరంలా భావాస్తున్నామని తెలియజేశారు.





## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంకు మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ ఎస్ కే వెంకటేశులు,మాజీ సర్పంచులు ఎస్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ, ఎక్స్ సింగిల్ విండో డైరెక్టర్ కేసన్న , మండల క్లస్టర్ ఇంచార్జీలు చితంబరి, నరేంద్ర యాదవ్, మాజీ ఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, బాబయ్య, హరి, దాసి, పెద్ద శివయ్య, మహేష్, మహిళా జిల్లా కార్యదర్శి రంగమ్మ,కుళ్లాయప్ప మండల యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీ ఇన్చార్జులు, మరియు పెద్దయేతున్న టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

**శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యావన్మంది జిల్లా ప్రజలకు, ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలందరికీ శాసనమండలి ప్రి విలేజ్ కమిటీ చైర్మన్, శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి శనివారం విశ్వా వసు తెలుగు సంవత్సరాది (ఉగాది) పర్వదినం శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు మాత్రమే జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ ఉగాది అని గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు లోగిళ్ళన్నీ పండుగ శోభాయమానంతో కళకళలాడుతూ అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడేలా ఈ పండుగ అందరికీ శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. ఉగాది పర్వదినాన్ని బంధువులు, మిత్రులు, యావన్మంది ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని, ముఖ్యంగా రైతులకు సకాలంలో వర్షాలు పడి, అన్ని రకాల పంటలు సమృద్ధిగా పండి, మంచి దిగుబడితో పాటు అధిక రాబడి వచ్చి ఆనందంగా ఉండాలని, వారికి ఆర్థికంగా కలిసి రావాలని కోరుకుంటున్నట్లు శాసనమండలి సభ్యులు తెలిపారు. మరోసారి ప్రతి ఒక్కరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## గాయపడిన ఆశా కార్యకర్తను పరామర్శించిన వైద్య సిబ్బంది



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త పద్మావతిని తరిమెల వైద్యఅధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పరామర్శించారు. గతకొద్ది రోజుల క్రితం పద్మావతి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటికి చేరుకున్నారు.ఆమెకు తరిమెల పీహెచ్ సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 80 వేల రూపాయలు ఆర్థిక సహాయంను డాక్టర్ శంకర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్త పద్మావతి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆమె త్వరగా కోలుకొని తన సేవలు ప్రజలకు ఆశా వర్కర్ గా అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్ యంయల్ హెచ్ పీ దివ్య భారతి, ఏఎన్ ఎంలు శైలజ, తిరుపాలమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హనుమంతుని శోభాయాత్రలో పాల్గొందాం...

**హనుమంతుని ఆశిస్సులు పొందుదాం..**

**- ఏప్రిల్ 12న హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతం చేద్దాం - జైశ్రీరామ్ భక్తమండలి**

**తాడిపత్రి మేయర్ న్యూస్:** హనుమంతుని శోభాయాత్రలో పాల్గొందాం హనుమంతుని ఆశిస్సులు పొందుదాంఅని జైశ్రీరామ్ భక్తమండలి నిర్వాహకులు పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణంలో హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 12న బైక్ ర్యాలీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనంతపురం విభాగ్ సంఘచాలక్ ఆర్ హిమకర్ చేతుల మీదుగా శనివారం వాల్ పోస్టర్ మరియు కరపత్రాలును విడుదల చేశారు.జైశ్రీరామ్ భక్త మండలి నిర్వాహకులు ప్రసంగిస్తూ ఏప్రిల్ 12న ప్రతి ఇంటి నుండి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని విజయవంతం చెయ్యాలి అని కోరారు.. హనుమంతుని శోభాయాత్రలో పాల్గొందాం హనుమంతుని ఆశిస్సులు పొందుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ భక్త మండలి నిర్వాహకులు, రాధాకృష్ణ, పివి ప్రతాపరెడ్డి, చిరంజీవులు ,సింగరి లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, పోతుల గంగాధర్ యాదవ్ ,రంగనాథరెడ్డి నారాయణస్వామి వేణుగోపాల్ రంగనాయకులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త హరి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని సిద్దారంపురంకు చెందిన టీడీపీ కార్యకర్త చాకలి హరి ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలిగారెడ్డి శనివారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి రూ. 10,000 ఆర్థిక సాయం అందించారు. రామలింగారెడ్డి గతంలో చాకలి హరి వివాహానికి కూడా ఆర్థిక సాయం అందించారు. కాటప్పగారి రామలింగారెడ్డి నిరుపేదలకు చేస్తున్నా సేవ కార్యక్రమలకు ధన్యవాదములు తెలిపినా వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజా ప్రతినిధులతో ఎంపీడీఓ ప్రత్యేక సమావేశం



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యోగేశ్వరి,వైస్ ఎంపీపీ విజయా, ఎంపీటిసి సభ్యులతో మరియు కోఆప్షన్ సభ్యులు మర్తాడ్ అలీ భాషతో ఎంపీడీఓ భాస్కర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం మరియు తాగునీటి కోసం ప్రత్యేక బడ్జెట్ 53.85 లక్షలు నిధులు ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు.నిధులు ఉపయోగించు కోవడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు తెలియజేశారు.



## గుమ్మేపల్లి లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శింగనమల నియోజకవర్గ బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి అవుతుందని కానీ తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ స్థిరంగా ఉందని తెలియజేశారు. నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడిపిస్తున్నారని ఆయన కొరియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దండు విజయ్ కుమార్ ,దేగల శ్రీనివాసులు,కొయగూర పెద్దన్న, బాలారెడ్డి, మల్లికార్జున,ఎర్రి స్వామి,ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు తోట ఓబులేసు,తోట రామమోహన్



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు,కూటమి ప్రభుత్వ నాయకులకు, జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు,వీర మహిళలకు అందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలని అలాగే ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు,యువ నాయకులు తోట రామ్మోహన్ తెలియజేశారు. ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర,సోదరీ మణులు అందరి కుటుంబాల్లో శాంతి,సంతోషం,ఐశ్వర్యం కలగాలని అల్లాహ్ దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు వారు తెలియజేశారు.

## తపోవనం బైపాస్ లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు అనంతపురం తపోవనం బైపాస్ లో జనసేన 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురలీమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, టిడిపి గ్రామ అధ్యక్షులు నాగరాజు, బూత్ యూనిట్ ఇన్చార్జిల ఆధ్వర్యంలో టిడిపి జెండా ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అడపాల రఘునాథ్, ఓబులపతి, బాల, భాగ్యరాజు, వెంకట రాముడు, హాజీవలి, రంగనాథ్, చంద్రమోహన్, వడ్డే హరికుమార్, చిరంజీవి, ఎరుకుల శ్రీరాములు, వరాలమ్మ, వెంకటలక్ష్మి, రజిని, అశ్విని తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం..

### యుగపురుషుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు....

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరుమండలం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి ఆదేశాలమేరకు స్థానిక మండల కేంద్రంలోని కలగళ్ల రోడ్డు నందు ఉన్న తెలుగుదేశం పార్టీ కట్ట దగ్గర మండల వ్యాప్తంగాతెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కూడేరు మండల వ్యాప్తంగా ఊరు వాడ వాడలా టీడీపీ జెండా రెప రెపలాడింది. ఎన్టీఆర్,చిత్రపటానికిపూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పార్టీనాయకులకుకార్యకర్తలకు ప్రజలకు అందజేయడం జరిగినది, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీవ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుచిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూపేదల అభ్యున్నతికి స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. నటవిశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అన్న నందమూరి తారక రామారావు 1982 మార్చి29న తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఒక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నందు ప్రభంజనం సృష్టించిన పార్టీ ఏదైనా ఉందంటే తెలుగుదేశం పార్టీ అని వారు ధీమా వ్యక్తం చేశారు,కుల మతాలకతీతంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి ఏర్పాటుచేసిన, తొమ్మిది నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించిన ప్రాంతీయ పార్టీ ఒక్కటిడిపి అని పేర్కొన్నారు. అటు రాజకీయ రంగాల్లో కాకుండా సినీ రంగంలో రాముడిగా, కృష్ణుడిగా, వెంకటేశ్వరడిగా, రాజకుమారుడిగా,వివిధ పాత్రల్లో అగ్ర కథానాయకుడిగా ప్రజల్లో తగిన గుర్తింపు వచ్చిన యుగ పురుషుడు అన్న నందమూరి తారక రామారావు అన్నారు. టిడిపిఅధికారంలోకి రాగానే పేదలు కడుపునిండా మూడు పూటలా అన్నం తినాలనే ఉద్దేశ్యంతో కి.లో రూ.2 లకే బియ్యం పథకాన్ని తీసుకొచ్చారు అదేవిధంగా పేదలు నూతన వస్త్రాలు ధరించాలని ఆలోచనతో జనతాదోవ పథకాన్ని, సొంత ఇల్లు పేదలకు ఉండాలని ఆలోచనతో ఎన్టీఆర్ పక్కా గృహాన్ని తీసుకొచ్చినమహెూన్నతమైన వ్యక్తిరామారావుఅన్నారు. అంతేకాకుండా అన్న నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలె దేశానికి మార్గదర్శక నిలుస్తున్నాయని గుర్తు చేశారు, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల కోసం గురుకుల వసతిగృహాలు, మండలాల వ్యవస్థ, స్థానికసంస్థల్లో 33 శాతం, రిజర్వేషన్ తో పాటు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చిన ఘనత అన్న నందమూరి తారక రామారావుకు దక్కుతుందని గుర్తు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్ర అభివృద్ధి తోపాటు ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు, గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం గుంతల పడిన రోడ్లకు గంపెడం నన్ను కూడా వేయలేదని గుర్తు చేశారు, ఈ కూటమి ప్రభుత్వ హయాంలో గుంతలమయ మైన రోడ్లను పునర్నిర్మించుకున్నామని తెలిపారు, ఉరవకొండ నియోజకవర్గం మన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక అభివృద్ధ వైపు దృష్టి పెట్టడంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు ఆశా భావాన్ని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయకురాలు గాయత్రి, కూడేరు మాజీ సింగల్ విండో డైరెక్టర్లు బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్,నారాయణ స్వామి, మాజీ ఎంపీటీసీ భర్త మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ గౌడ్, అంకె ఎర్రి స్వామి,కూడేరు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు అరవకూరు ప్రసాద్, గొల్ల వెంకటేష్ యాదవ్, బొమ్మినేని శ్రీధర్ నాయుడు, ఎద్దుల సుధాకర్ నాయుడు, అరవకూరు పుట్టా నరేష్, రాయమ్మల వెంకటేష్, రోలర్ నాగరాజు, ఎద్దుల ఈశ్వరయ్య, జయపురం మర్రి స్వామి, ఆర్ వెంకటేశు, గంటముక్కల రమేష్,అంకె బీమా, ఎడమల ధనుంజయ, అంకేసంగప్ప, చిన్ని వీరప్ప, దాసరి శ్రీరాములు, కందారి పరమేశు, మద్దినేని నాయుడు, కాంట్రాక్టర్ రామచంద్రాపురం వెంకటప్ప, గ్యాస్ శివ, కొడిమి మలోబులు, అంకే రమేష్, అముద్యాలరాము, మంగళ రామంజి, దళిత నాయకులు చిన్న ఈశ్వరయ్య, మండల రామాంజనేయులు, కోర్రకోడు కుంటన్న, సద్దానప్ప,బాట ఈశ్వరయ్య, జగదీష్, శివమూర్తి, చంద్ర,హరి తదితరులు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పేద ప్రజల పార్టీ తెలుగుదేశం

**పామిడి, మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ పేద ప్రజల పార్టీ అని గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ కు గజమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు కోట్లాది మంది అభిమానులు వెండితెర వేలుపుగా పూజించే తెలుగు సినీరంగ అగ్రశ్రేణి కథానాయకుడి స్థాయి వరకు పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమలకు మారుపేరుగా ఎదిగారు శ్రీ నందమూరి తారక రామారావు గారు. రాముడిగా, కృష్ణుడిగా, శ్రీనివాసునిగా పలు పౌరాణిక పాత్రల్లో ఎన్టీఆర్ సినిమా తెరపై చేసిన మాయాజాలం ఆయన్ను అభిమానుల దృష్టిలో నడిచే దేవుడిని చేసింది. సినీ పరిశ్రమలో ఉన్నప్పటి నుంచి కూడా తెలుగువారికి ఎప్పుడు ఏ ఆపద కలిగినా... దేశానికి ఎప్పుడు ఏ అవసరం కలిగినా... కళాకారుడు గానీ ప్రజల కోసమే అని ఎన్టీఆర్ భావన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాలకు టీడీపీతోనే రాజకీయ నాయకత్వం దక్కిందన్నారు.

టీడీపీ కా ర్యకర్త ఎంతో గర్వంగా టీడీపీ కండువాతో కాలర్ ఎగరేసేలా టీడీపీ నాయక త్వం ఉందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేశారన్నారు. పాణికి కా ర్యకర్తలే పట్టుకొమ్మలన్నారు. టీడీపీలో ఒక్కటే కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా, ఏపీ గిరిజన సహకారం సంస్థ డైరెక్టర్ రమేష్నాయక్, మాజీ కౌన్సిలర్లు చెన్న వరం మహబూబ్ బాషా, టీటీ రమణరావు, ఎంపీటీసీ మాజీ సభ్యులు నబోతుల శ్రీనివాసులు, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమా 5, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్, నాయ కులు సుదర్శన్బాబు, వెంకటేష్, ఆనంద్, సుంకప్ప, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి దోహదం చేయండి - కౌన్సిలర్లు

## - పట్టణములో నీటి కొరత లేకుండా గట్టి చర్యలు చేపడతాం

## - మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పురపాలక సంఘంలోని నిధులను సక్రమంగా వినియోగించాలని తద్వారా పట్టణ అభివృద్ధికి అధికారులు దోహదం చేయాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పట్టణానికి సంబంధించిన పలు అంశాలను కూడా వారు దృష్టి సారించి, 17 అంశాలపై కౌన్సిలర్ తో చర్చించి, వాటికి ఆమోదముద్రం వేశారు. అనంతరం చందుమూరి నారాయణరెడ్డి, జెసిబి రమణ, మాసపల్లి సాయికుమార్ తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ అసలే ఎండాకాలం, పట్టణంలో నీటి కొరత ఎక్కువగా ఉందని వారు తెలిపారు. అంతేకాకుండా మున్సిపాలిటీకి సంబంధించిన ట్రై క్టర్లను వాడకుండా ప్రైవేటుగా ట్రాక్టర్లకు నెలకు ఆర్థిక అధికారిగా తీసుకోవడం వల్ల మున్సిపల్ ఆఫీస్ కు ఎంతో ఖర్చు వస్తుందని వారు గుర్తు చేశారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం 10 ట్రాక్టర్లలో కేవలం కొన్ని మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన వాటికి మరమ్మత్తులు చేయాల్సి ఉందని వారు తెలిపారు. మరమ్మతులు పూర్తి అయిన తర్వాత తప్పక మున్సిపాలిటీకి సంబంధించిన ట్రాక్టర్లను మాత్రమే ఉపయోగిస్తామని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం ధర్మవరం జనాభాను బట్టి మరికొన్ని ట్రాక్టర్లను కొనుగోలు చేస్తే, ప్రైవేటు ట్రాక్టర్లు బెడద ఉండదని వారు స్పష్టం చేశారు. అంతేకాకుండా పలువురు కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణంలో వీధి దీపాల కొరత, తాగునీటి కొరత అధికంగా ఉందని, ప్రజల ద్వారా ఫిర్యాదులు అందిన కూడా పట్టణ అధికారులు స్పందించకపోవడం ఎంతో బాధాకరమని తెలిపారు. ఇటీవలే కొన్ని వార్డులలో ప్రజలు నీరు దొరకక రోడ్డు వద్ద ధర్నా చేస్తున్నారు కదా, మున్సిపల్ ఇంజనీరింగ్లు ఎటువంటి విధులు నిర్వర్తిస్తున్నారో మాకు అర్థం కాలేదని వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలో పారిశు ద్ధ్యం కూడా సరిగా లేదని, మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కౌన్సిలర్లు తెలిపారు. అదేవిధంగా పట్టణములో కొన్ని వాటర్ ప్లాంట్ కు అనుమతి లేదని, చట్టపరంగా వాటిని ఉపయోగించుకోకుండా అపరిశుభ్రతతో కూడినటువంటి వాటర్ ఫిల్టర్ ను ప్రజలకు అందించడం ఎంతవరకు సమంజసమని కౌన్సిలర్లు ప్రశ్నించారు. అదేవిధంగా ఎండాకాలంలో త్రాగునీటి కొరకు ఫిల్టర్ వాటర్ ను రూ.10ల నుండి 12 రూపాయల వరకు వసూలు చేయడం పద్ధతేనా అని వారు ప్రశ్నించారు. పట్టణంలోని ముఖ్యమైన కూడలీలలో హైమాక్స్ లైట్లు పనిచేయడం లేదని వారు తెలిపారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని వీధి దీపాలు, నీటి కొరత విషయంలో తప్పక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ శంషాద్ బేగం, జయరామిరెడ్డి, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఉగాది, రంజాన్ పండుగలకు వస్త్రదానం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని వందమంది నిరాశ్రయులకు క్రాంతి సొసైటీ ఆధ్వర్యంలో వస్త్రధారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ముత్తుకూరు బీబీ, నిర్వాహకులు రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగలను దృష్టిలో ఉంచుకొని నిరుపేదలకు, నిరాశ్రయులకు కులాలకు అతీతంగా వస్త్రధాన కార్యక్రమాన్ని నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి వ్యక్తి తనకున్న దానిలో కొంతమేరకు దాన సేవా కార్యక్రమాలు అలవర్చుకుని సమాజంలో మానవతా విలువలు పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందు తరాలకు కూడా ఉగాది పండుగ వేడుకను నిర్వహించడమే మన లక్ష్యం - హెడ్మాస్టర్ ఆదిలక్ష్మి




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ముందు తరాలకు కూడా ఉగాది పండుగ వేడుకను నిర్వహించడమే మన లక్ష్యంగా ఉండాలని హెడ్మాస్టర్ ఆదిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాగితాల వీధిలో గల ప్రణవసాయి ఉన్నత పాఠశాలలో ఉగాది పండుగ నిర్వహణ వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఉగాది యొక్క విశేషాలు, వాటి ప్రాధాన్యత, ఉగాది పచ్చడి ప్రాముఖ్యత వారు తెలియజేశారు. ఉగాది పండుగ రాష్ట్రవ్యాప్తంగా హిందువులు ఘనంగా జరుపుకుంటారని, హిందూ సాంప్రదాయాలను, వాటి యొక్క విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఉగాది పండుగను విద్యార్థులు అందరూ కూడా ఘనంగా తమ తమ కుటుంబంలో నిర్వహించుకుంటూ, వాటి ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని తెలిపారు. అనంతరం కొంతమంది విద్యార్థులు ఉగాది పండుగ విశిష్టతను తెలియజేశారు. ఉగాది పండుగకు పచ్చడి అతి ముఖ్యమైన అంశముగా వారు తెలిపారు. జీవితంలో మంచి, చెడులు సమానంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ కిషోర్, ఉపాధ్యాయులు , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచమ జ్యోతులకు భక్తాదులు తరలిరండి

## తొగట వీర క్షత్రియుల ఆహ్వానము



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాలతో పాటు పక్క రాష్ట్రాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన సోమందేపల్లి తొగటవీర క్షత్రీయుల ఆరాధ్య దైవం అయిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పంచమ జ్యోతులు ఎప్రెల్ 1 మంగళవారం తెల్లవారు జామున 2:30 గంటలకు మొదలవుతున్నాయని అందుకోసం మండల వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి చౌడేశ్వరి అమ్మవారి కృపకు పాత్రులు కుదరని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా తోట వీర క్షత్రియ సంఘం నాయకులు ఆహ్వానం పలికారు. అమ్మవారి దివ్య జ్యోతులు తిలికించి, అమ్మవారి ఆశీశులు పొందాలని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య తెలియజేశారు.

# యూనియన్ ముసుగులో కార్మికుల మధ్య చిచ్చు పెట్టడం తగదు

## -ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్





ధర్మవరం, మేజర్ న్యూస్ : ఎంప్లాయిస్ యూనియన్ విషయంలో జోక్యం చేసుకుని చిచ్చు పెట్టడం సరికాదని ఎంప్లాయిస్ యూని యన్ రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్,సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శిజేవైపీరావులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎంయూ నాయకు డని చెప్పుకొని కార్మికులకు సేవ చేస్తున్నా అంటూ చెప్పుకుంటున్న మోక హరిమోహన్ ప్రస్తుతం రిటైర్డ్ ఉద్యోగి అన్నారు. ఇతను కదిరి బస్టేషన్లో ఇంటర్నెట్సర్వీస్ కోసం అద్దె రూం తీసుకుని జీవనం సాగిస్తున్నాడని, ఇతను పిఎఫ్, హైయ్యర్ పెన్సన్, డిమాం డౌనోటీసులకు చిన్నచిన్న పనులకు ఒక్కోపనికి ఒక్కో రేటుతో పనులు చేస్తూ ఉం టాడనని, రైటర్డ్ అయిన తరువాత కూడా యూనియన్ల విషయాల్లో తల దూర్చిఉద్యోగుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన డిపోలలో కూడా అధికారులకు కొమ్ముకాస్తూ ఉద్యోగులను ఇబ్బంది పెట్టేవాడని కనీసం రిటైర్డ్ అయ్యాకైనా బుద్ధిగా ఉండాలని వారు హితువు పలికారు.

# ఎత్తిన పసుపు జెండా.. దించని సైన్యమే మన బలం!

## - ఆది నుంచి టిడిపికి అపూర్వ ఆదరణ - ఎన్టీఆర్ బాలకృష్ణ హ్యాట్రిక్ విజయాలు

## - చిలుమత్తూరులో ఘనంగా 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణం నందు గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలు గుదేశం పార్టీ ఆవి ర్భావ దినోత్సవ వేడు కలు ఘనంగా నిర్వ హించారు. ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివా ళులర్పించి తదనం తరం కేక్ కట్ చేసి సంబరాలు చేసు కున్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలు గువారి ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భ వించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అప్పటివరకు వెండి తెరపై వెలిగిన ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారం చేపట్టి సంచలనం సృష్టిం చారు. తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29వ తేదీన ఆవిర్భవించింది. 1983లో సాధారణ ఎన్నికలు జరగగా.. ఆ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధిం చింది. హిందూపురం నుంచి పార్టీ అభ్యర్థి రంగనాయకులు విజయం సాధించారు. ఆ తర్వాత 1985, 89, 94 ఎన్నికల్లో పార్టీ వ్యవస్థాపకుడు నంద మూరి తారక రామారావు బరిలోకి దిగి ఘన విజయాలు సాధించారు. ఆ తర్వాత కూడా టిడిపి అభ్యర్థులే విజయం సాధించారు. అభ్య ర్థులతో నిమిత్తం లేకుండా ఆ పార్టీ నుండి ఎవరు బరిలో దిగిన ఇక్కడి ఓటర్లు ఆదరిస్తున్నారు. ఎన్టీఆర్ తనయుడు నందమూరి బాలకృష్ణ మూడుసార్లు హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ ఘన విజయం సాధిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు ఏర్పాటును విరమించుకోవాలి

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, వి. రాంభూపాల్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రజలపై ఆర్థిక భారం మోపెందుకే ప్రజల ఇళ్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తూ ఉందని, వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి రాంభూపాల్ డిమాండ్ చేశారు.ప్రజలకు భారమైన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ,సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ దగ్గర ఆటోలకు స్టిక్కర్లు అంటించి ప్రచారం చేశారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి. రాంభూపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల పైన విద్యుత్ ఛార్జీలను వివిధ పేర్లతో అదనపు భారాలు వేస్తుందని , మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని, అ స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులు కొట్టాలి అని నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ ప్రజలకు పిలుపు ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం లోకి రాకముందు ప్రజలను మభ్యపెట్టి ఉచిత వాగ్దానాలు చేయడం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరిచిపోవడం పాలకులకు అలవాటైందని అందుకే సిపిఎం పాలకులు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేంతవరకు ప్రజలందరిని కలుపుకొని పోరాటం చేస్తామని తెలిపారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు సిపిఎం పార్టీ ఆందోళన చేస్తుందని, గతంలో చేసిన ఆందోళన కంటే పెద్ద ఎత్తున అన్ని పార్టీలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి, నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ శీన, ఇర్ఫాన్, జీవ సిఐటియు నాయకులు మక్బూల్ బాషా, భాస్కర్, నాగరాజు , రామలింగారెడ్డి, మల్లీ ,ఆది , మారెప్ప ,రవి, మధు ,ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

## - ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ - బుక్కరాయసముద్రం 'దేశం' ఆవిర్భావ దినోత్సవం



సింగనమల, మేజర్ న్యూస్: టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని నీలా రెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పసుపు జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహా నికి ఘన నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు.



ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్య మిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నార న్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్రి లోకేశ్ భరోసా ఇస్తున్నార న్నారు. కోటీకి పైగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

### మహానాడులోగా పదవుల పంపకం

మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్ కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటుందన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

### పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...

ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని ఎమ్మెల్యే స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతున్నామని తెలిపారు.

### గాలి కొచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయింది...

ఒక్క ఛాన్సంటూ అధికారంలోకి వచ్చిన జగన్ అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయి, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయేకు పట్టం కట్టారని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. గాల్లో వచ్చిన పార్టీ గాల్లో కలిసిపోయిందని ఎద్దేవా చేశారు. జగన్ సమస్థ నిర్ణయాల కారణంగా రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఇరుక్కుపోయిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుడుతున్నారన్నారు. అనంతరం రెండు లక్షల 30 వేల రూపాయలతో నిర్మించిన గోకులం షెడ్డు ను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వినతి పత్రం



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ఖుబా మసీదులో శనివారం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు హాజరయ్యారు. అనంతరం ఆయన రంజాన్ మాసం సందర్భంగా మసీదులో ప్రార్థనలు చేసి, ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులు ఇచ్చిన ఆతిథ్యాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం ముస్లిం ఐక్యవేధిక ఆధ్వర్యంలో వారు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్యవేధిక నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ ఎం ఎల్ ఏ ఎం ఎస్ రాజుతో మాట్లాడుతూ, వక్ఫ్సవరణబిల్లుకు వ్యతిరేకంగా కర్ణాటక, తమిళనాడు మరియు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకంగా అసెంబ్లీ లో తీర్మానం చేశాయని ఆయన వివరించారు. అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీ, పార్లమెంట్ లో కూడా తీర్మానం చేసి తమ యొక్క ఎంపీ లతో ఈ యొక్క బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించాలని ఆయన ఎమ్మెస్ రాజును కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేధిక నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్, పట్టణ అధ్యక్షుడు జబిఉల్లా, ,నవీద్,భక్తర్,థౌఫిక్ ముస్లిం మైనారిటీలు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఆన్లైన్లో పన్నుల చెల్లింపుకు అవకాశం

### పన్ను చెల్లింపుదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం మేజర్ న్యూస్ : వార్షిక సంవత్సరం ముగింపు సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ అనంతపురం డివిజన్ కార్యాలయంలో నేడు, రేపు టాక్స్ పన్నులను ఆన్లైన్లో చెల్లించడానికి సౌకర్యం కల్పిస్తున్నట్లు జాయింట్ కమిషనర్ శేషాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురం సర్కిల్ కార్యాలయంలో సెలవు దినాలలో కూడా పరిమిత సంఖ్యలో ఉద్యోగులు అందుబాటులో ఉంటారని, సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ లు ఫోన్లో అందుబాటులో ఉంటారని, ఎలాంటి సందేహం ఉన్న ఫోన్ చేసి సమాధానం తెలుసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ విషయాన్ని పన్ను చెల్లింపుదారులందరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పాపంపేట పంచాయతీలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత టిడిపి జెండాను ఆవిష్కరించి, అనంతరం ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటానికి అనంతపురం రూరల్ మండలం టిడిపి మాజీ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం, తెలుగు ప్రజలందరినీ ఒక్క తాటిపై తెచ్చేందుకు మహానటుడు నందమూరి తారక రామారావు 1983లో టిడిపి పార్టీని స్థాపించారని కొనియాడారు. ఈ 43 సంవత్సరాల లో పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. రాష్ట్రంలో 2024 లో అధికారంలోకి వచ్చిన వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రజలకు, కార్యకర్తలకు టిడిపి నాయకులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భానుకోట రామాంజనేయులు, స్థానిక పంచాయతీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో ఘనంగా తెలుగుదేశ ఆవిర్భావం దినోత్సవం




లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెంకటాపురం గ్రామం లో స్థానిక శాసన సభ్యులు బాలకృష్ణ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటా పురం అభి ఆధ్వర్యం లో గ్రామంలో 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొట్ట మొదట పార్టీ జెండాను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు సినీ రంగంలో రాజకీయ రంగంలో తిరుగు లేని నాయకుడిగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం స్వార్థం లేని రాజకీయాలు ప్రారం భించి రాజకీయ చైతన్యం కల్పించి, ప్రజల వద్దకే పాలన అందించి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినా దంతో ప్రజల్లోకి వెళ్లి రాజకీయ చరిత్రను తీసుకొచ్చిన మహా నీయుడు ఎన్టీఆర్ ను స్మరించుకుంటూ జై.. తెలుగుదేశం జై.. ఎన్టీఆర్ ఎన్టీఆర్ అమర్ రహే అని నినాదాలు చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలక్క, చంద్రశేఖర్, నందీశ్మ రాయుడు, నాగార్జున, రవి, గంగలయ్య, ఆనంద్, రాము, అడిగొప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ దినోత్సవం



మడకశిర, మేజర్ న్యూస్ :సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అదేవిధంగా తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు చందకచర్ల గ్రామపంచాయతీ కేంద్రంలో శనివారం తెదేపా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. తొలితగా వారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు పార్టీ జెండాను ఎగరవేసి , స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాధమ్మ ఆంజనేయులు,ఆయుకట్టు ప్రెసిడెంట్ కిష్టప్ప,గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహ రెడ్డి,నాయకులు రామకిష్టప్ప, యూనిట్ ఇంచార్జి వేంకటాద్రి, పాండు, బి రెడ్డి, ఆయుకట్టు వైస్ సర్పంచ్ శ్రీ రామప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ దివాకర్, అశోక్, గిరి,కృష్ణారెడ్డి, రమేశప్ప,,,నాయకులు,,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రూపొం దించిన తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్లను విశ్వ హిందూ పరిషత్ సభ్యులు, బిజెపి నాయకులు శనివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సోమల ప్రకాష్, విశ్వహిందూ పరిషత్ బత్తలపల్లి అధ్యక్షులు కేశవ్ యాదవ్ మాట్లాడు తూ.అతి ప్రాచీనము ప్రత్యేక విశిష్టత కలిగిన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు తెలుగువారి సొంతం. వాటిని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత తెలుగువారి అందరికీ ఉందన్నారు. ఆంగ్ల సంవత్సరాది వేడుకలు పరాయి వారివని, దేశంలోని ప్రతి భాషకు ప్రత్యేక నూతన సంవత్సరం ఉందని అలాగే తెలు గు వారికి ఉగాదినాటి నుండి నూతన సంవ త్సరం ప్రారంభ మవుతుందని తెలిపా రు. తెలుగు సంవత్స రాది ప్రాముఖ్యతను చాటేలా శతాబ్దాలుగా ఉగాది పండుగను ఘనంగా ఆంధ్రులు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఉగాదినాడు ప్రముఖ దేవాలయాలు, స్థానిక దేవాలయాలలో పంచాంగ శ్రవణం, నూతన సంవత్సర భవిష్యత్తు, వంటివి తెలియజేయడం జరుగుతుంది అన్నా రు. తీపి, పులుపు, వేప పూత. వంటి రుచులతో ఉగాది నాడు చేసుకొనే ఉగా ది పచ్చడి ఆరోగ్య పరంగా ప్రపంచంలో గుర్తింపు పొందింది అన్నారు. ఈ కార్య క్రమంలో పసుపులేటి వెంకటేష్, నారాయణ, రాజు, నాగభూషణ తదితరులు పాల్గొ న్నారు. అనంతరం నూతన క్యాలెండర్లను పంపిణీ చేశారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా మహిళలకు తీవ్రగాయం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా, ఆజా గ్రత్తగా బస్సు నడపడం వల్ల నాగలక్ష్మి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితు రాలు లక్ష్మి కదిరి పట్టణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. ఈనెల 26న ఉదయం 6 గంటలకు సమయంలో నాగలక్ష్మి నల్లచెరువు నుంచి కదిరికి బయలు దేరింది. కదిరి ఆర్టిసి బస్టాండ్లో బస్సు దిగి వస్తుండగా.. మరోఆర్టీసీ బస్సు (ఏపీ 02 టీడీ 3969) నాగలక్ష్మి ఎడమ కాలు పాదం పై వెళ్లడం జరిగింది. దీనితో నాగలక్ష్మి తీవ్రంగా గాయప డింది. బంధువైన లక్ష్మి, ఇతరులకు కలిసి తీవ్రంగా గాయపడిన నాగలక్ష్మి ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆపై మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి కదిరి ఆస్పత్రి వైద్యులు రెఫర్ చేశారు. ఈ సంఘటనకు డ్రైవర్ వై ప్రభాకర్ రెడ్డి అజాగ్రత్తగా బస్సు నడపడమే కారణ మని.. బస్సు, డ్రైవర్ పై కేసు నమోదు చేయాలని కోరుతూ పట్టణ పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేసామని, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కార్యకర్తలు నాయకుల మధ్య కార్యాలయంలో ఉదయాన్నే జండా ఆవిష్కరించారు. పెదపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీరాం నాయక్, బొమ్మయ్య, కుళ్లాయప్ప ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం పుట్టపర్తి మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో వార్డ్ మెంబర్ జయప్ప ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగాద్రి రాము మాజీ సింగల్ విండో డైరెక్టర్ నరసింహులు రాజప్ప ఆటో యూనియన్ నాయకులు మారుతి రమేష్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అంతేగాక మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు.

## టీడీపీ కార్యకర్త చేపల పెద్దన్న కన్నుమూత

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తాళ్లూరి సతీష్ చౌదరి



బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వడ్డె కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చేపల పెద్దన్న అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు తాళ్లూరు సతీష్ చౌదరి వెంటనే స్పందించారు. పెద్దన్న ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. దుఃఖంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అవసరమని గుర్తించిన సతీష్ చౌదరి, తక్షణ ఖర్చుల కోసం రూ. 5,000/- ఆర్థిక సాయం అందించారు. ఈ కష్ట సమయంలో వారికి భరోసాగా నిలిచారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా శింగనమల నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, అన్ని వర్గాల ప్రజలూ ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆకాంక్షించారు.
అలాగే పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్టగా, అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం గడిపిన ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే



బండారు శ్రావణిశ్రీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని, దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరింప చేసిన రంజాన్ పండుగను ముస్లిం లందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అల్లాహ్ దీవెనలతో నాయోజకవర్గ ప్రజలకు సకల శుభాలు కలగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# టీడీపీతోనే బడుగులకు రాజ్యాధికారం

- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్ - మంత్రి సవిత
- పెనుకొండలో భారీ ఎత్తున 'దేశం' ఆవిర్భావ దినోత్సవం
- పట్టణంలో భారీ ర్యాలీ...రోగులకు పండ్లు, రొట్టెల పంపిణీ

పెనుకొండ మేజర్ న్యూస్ : టీడీపీ వల్లే బడుగులకు రాజ్యాధికారం సాధ్యమైందని, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కష్టపడే ప్రతి కార్యకర్తకూ పార్టీ ప్రాధాన్యమిస్తోందన్నారు. దేశంలోనే తొలిసారి కార్యకర్తలకు జీవిత బీమా కల్పించిన పార్టీ కూడా టీడీపీయేనని స్పష్టంచేశారు. 43వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెనుకొండలో మంత్రి సవిత నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయంలో పసుపు జెండాను మంత్రి ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.



అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ అన్న ఎన్టీఆర్ జీవించే ఉంటారన్నారు. టీడీపీ స్థాపనతోనే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రోత్సాహంతో బడుగులు రాజ్యాధికారంలో భాగస్వామ్యయ్యారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు టీడీపీని మరింత పటిష్ట పరిచారన్నారు. ఒకవైపు పార్టీ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, అభివృద్ధిపథంలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేలా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేశ్ కృషితో టీడీపీ కార్యకర్తలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్తకు రూ.5 లక్షల జీవిత బీమా అందేలా మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకున్నారన్నారు. పేద కార్యకర్తలు అనారోగ్యానికి గురైతే వారికి అండగా ఉంటున్నారన్నారు. కార్యకర్తల బిడ్డల చదువుకు, వివాహాలకు సైతం మంత్ర లోకేశ్ భరోసా ఇస్తున్నారన్నారు. కోటీ కి పైగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేసుకుని, దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు.

**మహానాడులోగా పదవుల పంపకం**

మే నెలాఖరులో జరిగే టీడీపీ మహానాడుకు కడప వేదికైందని మంత్రి సవిత వెల్లడించారు. మహానాడులో పార్టీ కమిటీలతో పాటు అనుబంధ కమిటీల పదవులను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి బూత్ కు నలుగురు యువకులను నియమించనున్నట్లు తెలిపారు. వారికి ఉపాధి అవకాశాలు కూడా పార్టీయే చూసుకుంటుందన్నారు. నామినేటెడ్ పదవులు సైతం భర్తీ చేస్తున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడిని కార్యకర్తలకే పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

**పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...**

ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందజేయాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. దీపం పథకం-2కు సంబంధించి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించి, అర్హులకు పథకం ఫలాలు అందజేయాలని కార్యకర్తలకు మంత్రి సవిత సూచించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారన్నారు. ఇసుకతో పాటు మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. త్వరలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలను కూడా అమలు చేయబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు.

**పట్టణంలో భారీ ర్యాలీ..**

అంతకుముందు టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి సవిత నేతృత్వంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగింది. అక్కడున్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గంలో ని 5 మండలాల లోని 200 మంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోల్ల కుంట అంజనప్ప గారు పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.





## రాజీవ్ కాలనీలో ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నందమూరి తారక రామారావు పేద, బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని కూడు,గుడ్డా నినాదంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పలువురు నాయకులు పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, స్థానిక రాజీవ్ కాలనీ లో అవుకు హరి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి, రాష్ట్ర రజక సంఘం సభ్యులు శోభ, రాజప్ప ,వెంకటపతి, లింగమయ్య ,ప్రభాకర్ ,దాదా పీర్, శశికళ ,ఎంపీటీసీ రమీజా, పోతులయ్య,సాదిక్ వలి ,రామకృష్ణ, ధన మూర్తి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా ఉగాది, రంజాన్ సంబరాలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాల లో ఉగాది, రంజాన్ పర్వదినాలను పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపాల్ లావణ్య రామ్ పాల్గొని అందరికీ ఉగాది రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది, రంజాన్ పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం పాఠశాలలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా విద్యార్థులు సోదర భావంతో ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల మూల్యాంకనం నుండి.. ప్రత్యేక సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలి..

### – డిఈఓకు ఏపీటీఎఫ్ వినతి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయుల నుండి వస్తున్న అభ్యర్థన మేరకు త్వరలో జరగబోతున్న 10వ తరగతి పరీక్షల మూల్యాంకనానికి సంబంధించి అనంతపురం జిల్లా డిఇఓ శ్రీ ప్రసాద్ బాబు కి సమస్యల గురించి ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహులు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు, చంటి పిల్లలు ఉన్న మహిళ ఉపాధ్యాయులకు, గర్భిణి ఉపాధ్యాయునులకు, 55 సంవత్సరాలు దాటినటువంటి ఉపాధ్యాయులకు పరీక్షల మూల్యాంకము విధుల నుండి మినహాయింపు నివ్వాలని కోరారు. కావున వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి మినహాయింపు నివాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మూల్యాంకనం జరుగు కేంద్రాలలో వేసవి సమస్యల దృష్ట్యా గదులలో ఫ్యాన్లు, కూలర్లను, చల్లటి త్రాగునీరు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, నరేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి, నాయకులు గోరంట్ల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, తిప్పేస్వామి, రామ్మూర్తి, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



### కనీస వసతులు కల్పించలేని

# ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

### – జిల్లా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకుల డిమాండ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా.... ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ... సంపాదనే ధ్యేయంగా జిల్లాలో పుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో మధు ప్రసాద్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు అర్హతలు లేకున్నా , సరైన ఫ్యాకల్టీ లేకున్నా ఎంసెట్, పాలిసెట్, నిట్, ఏపీఆర్జేసీ, డీఎస్సీ, గ్రూప్ 2, రైల్వే ఉద్యోగాలు, బ్యాంకు ఉద్యోగాలలో తమ కోచింగ్ సెంటర్లు విద్యార్థులే అత్యుత్తమ ర్యాంకులు సాధించారని, ఆకర్షణ ఏమైనా ప్రకటనలు ఇస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అప్పులపాలు చేస్తున్నారు విమర్శించారు. విజయవాడ, హైదరాబాద్, బెంగళూర్ లలో కోచింగ్ సెంటర్లకు వచ్చిన ర్యాంకులను , ఇక్కడ కోచింగ్ సెంటర్లు తమవే అని చూపిస్తూ ఎటువంటి గుర్తింపు లేకుండా మౌలిక వసతులు , కల్పించకుండా, ఎలాంటిఅనుమతులు లేకుండా ఫంక్షన్ హాలు లో, అద్దె భవనాలు,రేకుల షెడ్డుల్లో నిర్వహిస్తూ రూ. 20,000 నుండి రూ. 30,000 వరకు ఫీజు వసూలు చేస్తూ సంపాదనే దేయంగా కోచింగ్ సెంటర్లు నడుపుతున్నారని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ ఎస్సీ ,ఎస్టీ ,బిసి విద్యార్థులతో సీటు గ్యారెంటీ, ఇన్సెంటివ్ కోచింగ్ అంటూ, ఆన్లైన్ ఆఫ్లైన్ కోచింగ్ అంటూ డిగ్రీ, పీజీ పూర్తయిన విద్యార్థులతో బోధించడం , జిఎస్టి బిల్లులు ఇవ్వకుండా, విద్యార్థులను, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న, సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారనీ ధ్వజమెత్తారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లపై విజిలెన్స్ తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు రాజు, ఏం ఏం ఎస్ సురేష్ బాబు, బీసీ సంఘం కుమారస్వామి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు రాజశేఖర్, రాము, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు మా ఇంటికి వద్దు – సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలి : సిపిఎం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,:** ప్రజలకు భారమైన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ,సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈరోజు సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ దగ్గర ఆటోలకు స్టిక్కర్లు అంటించి ప్రచారం చేశారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, వి. రాంభూపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల పైన విద్యుత్ ఛార్జీలను వివిధ పేర్లతో అదనపు భారాలు వేస్తుందని , మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తామని, అదేవిధంగా స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులు కొట్టాలి అని నారా చంద్రబాబు నాయుడు, వారి తనయుడు నారా లోకేష్ ప్రజలకు పిలుపు ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానాలనే వీరు అవలంబిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం లోకి రాకముందు ప్రజలను మభ్యపెట్టి ఉచిత వాగ్దానాలు చేయడం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరిచిపోవడం పాలకులకు అలవాటైందని అందుకే సిపిఎం పాలకులు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేంతవరకు ప్రజలందరిని కలుపుకొని పోరాటం చేస్తామని తెలిపారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంత వరకు సిపిఎం పార్టీ ఆందోళన చేస్తుందని, గతంలో చేసిన ఆందోళన కంటే పెద్ద ఎత్తున అన్ని పార్టీలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామిరెడ్డి, నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ శీన, ఇర్ఫాన్, జీవ సిఐటియు నాయకులు మక్బూల్ బాషా, భాస్కర్, నాగరాజు , రామలింగారెడ్డి, మల్లీ ,ఆది , మారెప్ప ,రవి, మధు ,ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇన్విజిలేటర్లపై సస్పెన్షన్ రద్దు చేయాలి

### – యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపీ జయ చంద్ర రెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా నందు పదవ తరగతి ఇన్విజిలేషన్ విధులలో సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల సస్పెన్షన్ ఎత్తివేసి విధులలోకి చేర్చుకోవాలని యుటిఎఫ్ జిల్లా పక్షాన రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రోజున స్థానిక యుటిఎఫ్ యవకులతో కలసి ధర్మవరం పట్టణంలోనీ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కిష్టప్పని కలసి యుటిఎఫ్ పక్షాన వినతిపత్రం అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి మాట్లాడుతూ కదిరి పట్టణంలో ఇద్దరు, ముదిగుబ్బ పట్టణంలో ఒక ఇన్విజిలేటర్ లని సస్పెండ్ చేయడం జరిగిందని, ఆ ఉపాధ్యాయుల సస్పెన్షన్ని ఎత్తివేయాలని, అలాగే జిల్లా వ్యాప్తంగా ఇతర అంశాలలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సస్పెన్షన్ కాలాన్ని కూడా త్వరితగతిన విచారించి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల సస్పెన్షన్లు ఎత్తివేసి, వారిని విధులలోకి తిరిగి చేర్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్, సకల చంద్రశేఖర్, లక్ష్మయ్య, అమర్ నారాయణరెడ్డి, బిల్లే రామాంజనేయులు, ఆదిశేషు, వెంకట కిషోర్ పాల్గొన్నారు.

## పెన్షన్ ఇప్పించండి మహాప్రభో..

### –ఓ వృద్ధుడి ఆవేదన

మడకశిర మేజర్ న్యూస్:బతుకు భారమై అనారోగ్యంతో బతుకుతున్న ఓ వృద్ధుడికి ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రభుత్వం అందిస్తున్న భరోసా వృద్ధాప్య పెన్షన్ మాత్రం ఇంతవరకు అందలే.సత్యసాయి జిల్లా మడకశిర మండలం వై.బి.హళ్లి గ్రామానికి చెందిన గోపాలప్ప,అనే కుష్టు వ్యాధిగ్రస్తుడుకి భరోసా పెన్షన్ మాత్రం కలగానే మిగిలిపోయింది. విషయంపై ఆయన ఆవేదం వ్యక్తం చేస్తూ.. అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కూడా ఫలితం లేకపోయింది ఎందరో అభాగ్యులను ఆదుకుంటున్న ప్రభుత్వానికి నాలాంటివారు కనబడలేదా మాపై కనికరం లేదా..ఇప్పటికైనా ప్రభుత్వం , సంబంధిత అధికారులు స్పందించి తోడు నీడలేని నాకు సమయానికి తిండి దొరక్క కుష్టు వ్యాధితో బాధపడుతూ.. నరకయాతన అనుభవిస్తున్న నాకు పెన్షన్ ఇచ్చి ఆదుకోండి మహాప్రభో అంటూ ఆయన అధికారులను కోరారు.





## మార్కండేయ స్వామి ఆలయంలోఘనంగా అమావాస్య పూజలు

ధర్మవరం మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని మార్కెండేయ స్వామి ఆలయంలో మార్గశిర మాసం శనివారం సాయంత్రం మహాలక్ష్మీ అమ్మవారికి అమావాస్య పూజలు అర్చకులు నిర్వహించారు. ముందుగా మార్కెండేయ స్వామికి కార్యసిద్ధి వినాయక స్వామికి శ్రీచక్ర సమేత మహాలక్ష్మీ అమ్మవారికి, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి,శ్రీ అభయ ఆంజనేయస్వామి వారికి భద్రావతి భావన ఋషుల వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీద్మశాలియ బహూత్తమ సంఘం అద్యక్షులు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షులు జింకానాగభూషణం, ప్రధానకార్యదర్శి మెడికల బాలకుళ్లాయప్ప, కమిటి సభ్యులు వడకల భాస్కర్, పోలం కి వెంకటరామయ్య, జానపాటి మోహన్, బుధారపు శీన, పోలంకి లక్ష్మీనారాయణ. పెద్దరెడ్డప్ప, ఊట్ల నరేంద్ర, లక్ష్మీనారాయణ, గంగాధర్, గోవిందు, పురుషోత్త .కులబాంధవులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం చోరీ

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని రాంనగర్లో ఇంటిముందు ఉంచి ద్విచక్రవాహనాన్ని శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దొంగలు చోరీ చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...రాంనగర్కు చెందిన సింగేటి భరత్ శుక్రవారంరాత్రి తన ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేశాడు.అ యితే శనివారం ఉదయం లేచి చూసే సరికి ద్విచక్రవాహనం కనిపించలేదు. చోరీకి గురైనట్టు గమనించి టూటౌన్ పోలీసులకు భరత్ పిర్యాదు చేశారు. ఆయన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు టూటౌన్ పోలీసులుతెలిపారు.

## మహిళ అదృశ్యం

ధర్మవరం మేజర్ న్యూస్:ధర్మవరం పట్టణంలోని సత్యసాయినగర్కు చెందిన శ్రీనివాసులు కుమార్తె పూజిత అదృశ్యమైనట్టు తల్లి భాగ్యలక్ష్మి టూటౌన్ పోలీసులకు శనివారం పిర్యాదు చేసింది. వివరాలమేరకు పూజిత పట్టణంలోని గం డికోటప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది.ఈమె ఈనెల 26న ఇంటినుండి. బయలుదేరి బయటకు వచ్చింది. తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు, స్నేహితుల వద్ద విచారించిన ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు తల్లి పిర్యాదు చేసింది. ఆమె పిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్టు టూటౌన్ పోలీసులుతెలిపారు.

## జిల్లా ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు : ఎస్పీ రత్న



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది మరియు రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. ఈ ఉగాది ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షిచారు. రంజాన్ పండుగను ముస్లింలందరూ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని జిల్లాఎస్పీ ఆకాంక్షించారు.

## ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ వేడుకలు.

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద శనివారం తెదేపా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుతగా వారు దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెదేపా పార్టీ జెండాను వారు ఎగరవేశారు.ఈ వేడుకలలో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎమ్మెల్సీ కేకును కట్ చేసి, నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 9 నెలలకే అధికారం చేపట్టిన ఏకైక పార్టీ టిడిపి

### -ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉంది -22వ వార్డు టిడిపి నాయకులు

అనంతపురం మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలకే అధికారాన్ని చేపట్టిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక 22వ డివిజన్ బుడ్డప్ప నగర్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నటసార్వభౌముడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు, చిత్రపటంకి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. పార్టీఆవిర్భావాన్ని పురస్కరించుకొని భారీ ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతి పేదకు కూడు గూడు నినాదంతో పార్టీ స్థాపించి ప్రతి పేద గుండెల్లో స్థిర స్థాయికి నిలిచిపోయిన మహానుభావుడు ఎన్టీ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు నాయకులు డీ.



దస్తగిరి, జి. పుల్లన్న , ఈశ్వరయ్య ఆనంద్ , మల్లి , జాఫర్, అభిషేక్, వంశీ,బి.నాగ రాజు , అనిత , యమునా, రమణ, నరసింహలు శివ,మూస్కిన్ ,కిరణ్ ,లచ్చి , అశ్విని మనోజ్ , నాగలక్ష్మి ,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోండి

### - కౌన్సిల్ సమావేశం లో కౌన్సిలర్లు



ధర్మవరం మేజర్ న్యూస్:పట్టణ పారిశుద్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అనవసరంగా విదులను దుర్వినియోగం చేయకండని కౌన్సిలర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం మున్సిపల్ సమావేశపు భవనంలో మునిసిపల్ చైర్పర్ పర్సన్ కాచర్ల లక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురుకౌన్సిలర్లు ఆయావార్డుల సమస్యలపై చైర్మన్ దృష్టికి తెచ్చారు.కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ఎన్ని ట్రాక్టర్లు ఉన్నాయి, అందులో ఎన్ని రిపేరిలో ఉన్నాయి. ఎన్ని పనిచేస్తున్నాయని కమిషనర్ ప్రమోద్ కుమార్ ను ప్రశ్నించారు. స్పందించిన కమిషనర్ తను బాధ్యతలు చేపట్టినప్పుడు 8 ట్రాక్టర్లు ఉండగా, అందులో 5 టాక్టర్లు రిపేరులో ఉన్నాయన్నారు. మరియు 3 డాక్టర్లను మరమ్మత్తులు చేయించాలన్నారు. తాను వచ్చినప్పుడు పారిశుధ్యం సరిగ్గా లేదని ప్రస్తుతం వాటిని గాడిన పెట్టానన్నారు. అజెండాలో ఉన్న అంశం వేరు, మీరు చెప్పింది వేరుగా ఉందని ఏదైనా అజెండాలో అంశాలను పొందుపరిచేటప్పుడు కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని పలువురు కౌన్సిలర్లు కమిషనర్ కు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలో వాటర్ ప్లాంట్లు అనుమతులు ఉన్నాయా, ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా, ఫిల్టర్లు మార్చుతున్నారా, క్యాన్ కు 10 నుండి 12 రూపాయలు వసూలు చేస్తున్నారు. వీటిపై పరిశీలించాలని 9వ వార్డు కౌన్సిలర్ సాయికుమార్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ప్లాంట్లు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. లక్ష్మీ చెన్నకేశవపురంలో ఐమాక్స్ లైట్లు వేయాలని ప్రతి కౌన్సిల్ సమావేశంలో అడుగుతున్న పట్టించుకోలేదని కౌన్సిలర్లు పురుషోత్తం రెడ్డి, మేడాపురం వెంకటేష్ అధికారులను ప్రశ్నించగా పండగ తర్వాత హైమాక్స్ లైఫ్ లను అమర్చుతామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ షేక్ శంషాద్ బేగం, జయరాం రెడ్డి, కౌన్సిలర్లు, టిపిఓ విజయ భాస్కర్, ఆర్వో శివ, ఏ ఈ కళావతి తదితరులు పాల్గొన్నారు.